# ఒక ఖైదీ

...ప్రభువైన యేసు నామములో, ఇదివరకూ నీవు జరిగించిన బలమైన గొప్ప కార్యములను వినుటకు మరలా ఇక్కడయుండుట. మా విశ్వాసము హెచ్చించబడి, మమ్మును అభిషేకించి, మేము ఎదురుచూస్తూ నిలబడియున్నాము. వారు అభ్యర్థించినవన్నీ, వారిలో ప్రతీ ఒక్కరినీ నీవు ఎరిగియున్నావు. విశేషముగా, ప్రభువా మరణమునకు సమీపముగాయున్నవారి కొరకు, వారికి సమాధానమును తెమ్ము. వారి దేహమునకు స్వస్థతను తెమ్ము. ప్రభువా, దానిని దయచేయుము.

2 మేము ఏకముగా ఈలాగు వచ్చుటను దీవించండి. మనము——మనము ప్రార్థిద్దాము, ప్రభువా, ఈ బుధవారపు కూటములో మేము కూడియుండగా, ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడియుంటారో అక్కడ నీవు మాతో యుంటావని మేము ఎరుగుదుము. ప్రభువా, ఈ రాత్రి నీ వాక్యమును ఇమ్మని, మేము నిన్ను అడుగుచున్నాము. ప్రభువా, మాతో మాట్లాడండి, వింతగా మా హృదయములను వేడిచేయండి. మా ముందు ఉంచబడిన ఆ గొప్ప సమయము కొరకు, ప్రభువు యొక్క రాకడను సమీపమైయున్నదని మేము నమ్మియుండగా మమ్ములను మేము ఎలా క్రమశిక్షణలో యుంచుకోవాలో మేము ఎరుగుదుము గాక.

3 విశ్వాసమనగా భావమేమిటో, వారికి ప్రియమైన విశ్వాసమును కనుగొనుట ఆరంభించియున్న ప్రజలను బట్టి, ఇప్పుడు నీకు వందనములు. ఇంకను మా ముందు యుంచబడిన కూటములను బట్టి, నీవు ఏదో చేయబోవుచున్నావని ఎరిగినవారమై నమ్ముచున్నాము. ప్రభువా, ఆ ప్రాచీన దినములలో వలే, సమయము సమీపమైయున్నదని, ఈ చివరి దినమున నీవు ఆకాశ వాకిండ్లను విప్పి, దేవుని వాగ్దానములను క్రుమ్మరిస్తావని, మేము ఆశతో ఎదురుచూస్తున్నాము.

4 ఈ దినమున మేము చాలామంది నుండి వినియున్నట్లుగా, ప్రతిచోట, దేశముల చుట్టూ, అవసరతలోయున్న మా అందరితో యుండుమని, ప్రభువా, ఈ గొప్ప కార్యము కొరకు ఎదురుచూస్తున్న వారి మధ్యలో, దేవుని యొక్క గొప్ప హస్తమును చూడాలని మేము ప్రార్థించుచున్నాము.

5 మా పాపములను క్షమించుము. ప్రభువా విధేయులైన సేవకులుగా, దేవుని యొక్క చిత్తమునకు విధేయులుగా యుండునట్లు మమ్మును మేము క్రమపర్చుకొందుముగాక, నీ ఆత్మ ద్వారా, నీ వాక్యము ద్వారా, మా హృదయములో యోచించుటకు ప్రయత్నించనిమ్ము. నిన్ను వ్యక్తిగతముగా సంధించియున్నవారిని మేము కలుసుకొన్నట్లైతే, ఎలాటి ప్రజలను మేము కలుసుకొంటామో, వారి ముఖములు తప్పక విశ్వాసముతో, సంతోషముతో పైకి లేపబడతాయో, వారి జీవితములు ఎలా సజీవమైన దేవుని వాక్యముగా యుండి, సరిగ్గా వారు ప్రజల మధ్యలో నడిచినపుడు, "మనుషులందరూ చదవబడే సజీవమైన పత్రికలుగా" యుంటాయో, తండ్రీ, మరొకసారి దానిని దయచేయుము.

6 ప్రభువా, పరిశుద్ధాత్ముడు, దానికై అది మాగుండా జీవిస్తూ, మాగుండా మాట్లాడునట్లు, మా జీవితములు ఎంతగానో నీకు సమర్పించబడునుగాక. మేము వీధులలో నడుస్తూ, లోకముతో మా చేతులను రుద్దుతూయుండగా, మా మనసులలో మేము గుర్తుచేసుకొందుముగాక. మేము ప్రక్కకు దిగి, ఈ భూమి మీద వారికి స్థలమును, వారికి సరియైన స్థానమును ఇచ్చుదుముగాక. మేము మరొక ప్రపంచము యొక్క ప్రతినిధులమైయున్నామని ఎరిగినవారమై, మేము వెనుక సీటును తీసుకొందుముగాక. ప్రభువా, మేము ఒక రాజ్యమును కలిగియున్నాము, అది అధికారములోనికి వచ్చుచున్నది. మా గొప్ప రాజు త్వరలో వచ్చి, రాజ్యములన్నిటిని తన యేలుబడిలోనికి తీసుకొంటాడు. ఆయన పాలిస్తూ, ఏలుబడి చేస్తాడు, ఈ భూమి మీద వెయ్యి సంవత్సరములు మరియు సదాకాలము ఆయనతో యుంటాము.

7 ప్రభువా, దీనిని మనసులో కలిగినవారమై, మా ప్రార్థనా జవాబు కొరకు మేము ఎదురుచూస్తున్నాము. మా ఒప్పుకోలువైపు మేము చూస్తున్నాము. నీ గొప్ప చిత్తమునకు విరుద్ధముగా, మేము తలంచకూడనిది తలంచినా, చెప్పకూడనిది చెప్పినా, ఏదైనా తలంచినా, యేసుక్రీస్తు యొక్క రక్తము మమ్మును శుద్ధిచేయునుగాక.

8 చికాగో వెళ్ళే దారిలో ఆమెను గూర్చి ఆమె భర్తను గూర్చి, ఆ సహోదరి చెప్పినట్లుగా, ప్రభువా, మమ్మును నడిపించుము. మన ప్రభువైన యేసును ఎరుగనివారికి, చీకటిలో తడుములాడువారికి, వారు వెలుగు స్తంభములుగా యుండునట్లు, నీవు వాడుకొనగలిగే స్థలమునకు, ప్రభువైన దేవా, వారిని నడిపించుము. నీ వాక్యము యొక్క దిద్దుబాటును వినుటకు, ఈ గొప్ప గడియ కొరకు, ఎలాగు సిద్ధపడాలో ఎరుగునట్లు, ఈ కూటమును నీకు అప్పగించుచు, యేసు నామములో దానిని అడుగుచున్నాము. ఆమేన్.

[టేపు మీద ఖాళీగా యున్నది. సహోదరుడు నెవిల్ వ్యాఖ్యానిస్తున్నారు—ఎడి.]

ప్రభువు నిన్ను దీవించునుగాక. సోదరుడా, వందనములు.

9 దీనిని గూర్చి నేను కొంచెము ఎదురుచూడలేదు. నేను ఇంటి దగ్గర యుండుటను బట్టి, నేను అత్యవసరముగా బయటకు వెళ్ళనవసరము లేదని భావించాను. నేను ప్రార్థనా కూటమునకు రాకుండా ఇంటి దగ్గర కూర్చుని యున్నందుకు, నేను చాలా చెడ్డగా భావించాను. నాకై నేను, కనీసము నా కుటుంబము ఎదురుచూడకుండా, ఒక విధముగా నేను లోపలకు వచ్చాను. నేనులోనికి వచ్చి, తిన్నగా వెళ్ళిపోయాను. కాబట్టి నేనన్నాను, "నేను ప్రార్థనా కూటానికి వెళ్ళుచున్నాను." కనీసము రావటానికి ఆమెకు సమయము లేదు, కాబట్టి నేను వస్తున్నానని ఆమెకు తెలియదు.

10 కాబట్టి అక్కడ ఆ సహోదరి, సహోదరుని సాక్ష్యమును గూర్చి, సౌత్ కరోలినా లేక నార్త్ కరోలినా, ఎక్కడో దానిని వెలిగించుటను గూర్చి నాకు సంతోషము. అది గ్రీన్ విల్ యై యున్నదా? [ఒక సహోదరి చెప్పుచున్నది, "కాదు. సదరన్ పైన్స్."—ఎడి.] సదరన్ పైన్స్, అవును.

11 సోదరుడు లీవేల్ ఈ రోజున ఇక్కడేయున్నాడు. ఈ రోజున ఇక్కడ బాప్తిస్మము ఆరాధనలో, నేను అతనికి బాప్తిస్మమిచ్చాను. సహోదరుడు లీవేల్, మీకు తెలుసా, అక్కడయున్న సేవకులు, సోదరుడు పార్కర్ థామస్.

12 ఒకసారి నాకు గుర్తున్నది, ఒక సహోదరి నీడతో ఆవరించియున్నది. అది గొప్ప రుజువు, సహోదరీ…పరిశుద్ధాత్ముడు కొన్నిసార్లు, మనలను ముందుకు వెళ్ళనిచ్చి, మన విశ్వాసమును పరీక్షిస్తాడు. ఇతరుల విశ్వాసాన్ని పరీక్షిస్తాడు. నీవు తిన్నగా ఒకదాని వైపు చూస్తున్నప్పుడు, దేనినో చూసి, దానిని చెపుతావు. ఇతరులు చూచి, దానిని చూడలేదంటారు, అది అక్కడ లేదని వారంటారు. చూడండి, కాని అది అక్కడ యున్నది.

13 పౌలు మీద వ్రేలాడుచున్న వెలుగును ఎవరును చూడలేకపోయారు, కాని అది అక్కడయున్నది. ఆ వెలుగు రూపములో పరలోకము నుండి దిగివచ్చుచున్న పావురము, యేసు మీద నిలుచుటను, స్వయముగా యోహాను తప్ప ఎవరును చూడలేదు. కాని అది అక్కడయున్నది. చూడండి?

14 కాబట్టి, అప్పుడు, ఈ వెలుగును గూర్చి అది ఒక అగ్నిస్తంభము వలే యున్నదని, నేను ప్రజలకు చెప్పుతున్నప్పుడు, ఎవరునూ దానిని నమ్మలేదు. కానీ ఇప్పుడు యాంత్రిక నేత్రము, అది ఎలా వచ్చియున్నదో గుర్తించియున్నది.

మరియు దురాత్మ చీకటిగా యుంటుంది.

15 అది సరిగ్గా మన జీవితములు వలే యున్నది, మనము నీడలము మనము వెలుగైయున్నట్లైతే, ఈ దినము యొక్క వెలుగుతో మన జీవితములు సమ్మతించినట్లైతే, అప్పుడు మనము వెలుగులో నడుస్తున్నాము.

16 అది సరిగ్గా పగటి వేళ నీవు బయటకు చూసి, "నేను సూర్యుని చూస్తాను," అని చెప్పినట్లుగా యుంటుంది. సూర్యుని యొక్క నీడను నీవు చూస్తావు. అది సూర్యుని యొక్క ప్రతిబింబమైయున్నది. అది దానికై అది సూర్యుడు కాదు. అక్కడ ఒక సూర్యుడు యున్నాడని అది రుజువు చేస్తుంది.

17 మీరు అక్కడ కూర్చొని ఫ్యానులను వాడుచూ, మాట్లాడుటను, నేను చూసినపుడు, దాని భావము నీవు జీవించుచున్నావు, అది కేవలము జీవితము యొక్క నీడయైయున్నది.

18 ఏలయనగా దానిలో చీకటి కలిగిన ఏదైనను, ఒక నీడను తయారుచేస్తుంది. చూడండి? కారణము ఒక నీడను తయారు చేయుటకు, కొంత వెలుగు, కొంత చీకటి కావలసియున్నది. అది మొత్తము చీకటిగా యుండలేదు, అది మొత్తము వెలుగుగా యుండలేదు. అది చీకటిగా యుంటే, అది నిజముగా చీకటి. అది వెలుగైయున్నట్లైతే, అక్కడ చీకటి లేదు, చీకటిని తయారుచేయుటకు ఏమీ లేదు, కాని అది చీకటి మరియు వెలుగుతో మిశ్రమమైయున్నట్లైతే, అది చీకటిని తయారుచేస్తుంది.

19 కాబట్టి మనము నిజముగా వెలుగు యొక్క నీడలమైయున్నాము. ఇప్పుడు నీవు ఎక్కడినుండో, ఒక జీవితమును ప్రతిబింబించుచున్నావు. నీవు ఒక క్రైస్తవుడవైయున్నట్లైతే, ఇది ఒక నీడయై యుండి, అక్కడ ఒక చనిపోని జీవమున్నదని, అది కేవలము రుజువు చేస్తుంది, కారణమేమనగా ఈ జీవితము దానిలో మరణమును కలిగియున్నది. చూడండి? కాని అది ఒక నీడయైయున్నది,

కారణము నీవు జీవించుచూ, కదులుచూయున్న దేహము యొక్క ఐదు పంచేంద్రియములను కలిగియున్నావు. కాని ఇంకనూ నీకు తెలుసు, అవి చనిపోవుచున్నవి. అక్కడ ఎంతో ఇబ్బంది యున్నది. నీకు తెలుసా, అది ఒక ప్రతిబింబమైయున్నది, చూడు, అక్కడ మరణము మరియు జీవము మిశ్రమమైయున్నది.

20 భౌతికమైనది చనిపోవలసియున్నది. కాని నీవు నీ మర్త్యమైన వెలుగును, పరలోకపు వెలుగును ప్రతిబింబిస్తున్నట్లైతే, అప్పుడు నీవు నిత్యజీవమును ప్రతిబింబించుచున్నావు, దేవుడు. తరువాత నీవు చనిపోయినపుడు, నీవు వెలుగు యొద్దకు వెళ్ళుట తప్ప ఇంకేమియు చేయలేవు, కారణము అదే నీవు ప్రతిబింబించియున్నది.

21 నీవు చీకటి ప్రపంచమునకు సంబంధించినవాడవైతే, నీవు దానినే ప్రతిబింబిస్తావు, అప్పుడు చీకటి యొద్దకు నీవు వెళ్ళుట తప్ప మరొక మార్గము లేదు. నీవు దానిని చేయలేవు. కాబట్టి, పరిశుద్ధాత్ముడు వెలుగును జీవమును ప్రతిబింబించుటను ఎంతో నిశ్చయముగా, మనము చూస్తున్నాము. ఆ ప్రకారమే మరణము చీకటిని ప్రతిబింబిస్తుంది.

22 ఇక్కడ ఆ రెండూయున్నవి. బహుశా ఈ వారము యొక్క అంతములో ఆదివారమునకు, ఆ చిన్న ఫొటోను పెద్ద సైజులోనికి మేము తయారుచేస్తున్నాము, ఆ ప్రకారము అది ప్రకటన బోర్డుపై యుంచబడుతుంది.

23 అక్కడే, నీ చిత్రము ప్రకటన బోర్డుపై వ్రేలాడుతుంది. నీవు దానిని గమనించియున్నావో లేదో నాకు తెలియదు.

ఒక వారము క్రితము, జమైకాలో, నేను సువార్త ప్రకటించుచుండగా... మేము టేపులను ప్రపంచమంతటా పంపుతాము. మరియు ఏడు ముద్రలు, జమైకాలోని స్థానికుల యొద్దకు, ఎంతో దూరములోనికి వెళ్ళింది. ఎంతో మారుమూల ప్రాంతములోనికి వెళ్ళింది. అక్కడ నీలి పర్వతములపైయున్న ఆ ఆదిమ వాసులున్నారు. ఆ స్థానికులు కొన్నిసార్లు, మనము ఇచ్చిన టేప్ రికార్డర్ ను త్రిప్పుతూ యుండాలి. తరువాత, ప్రతి కొన్ని నిమిషములకు, ఎవరో దానిని త్రిప్పాలి.

24 ఈ గుంపువారు చిన్న ఆరు వోల్టుల బాటరీని కలిగియున్నారు, టేప్ రికార్డర్ ను ఆడించుచున్నారు, మరియు వారందరూ ఏకముగా కూర్చొని, ఈ రాత్రి ఇక్కడ మనమున్నట్లుగా, ఆ ముద్రల గురించి వినుచున్నారని నేను నమ్ముచున్నాను. నేను మాట్లాడుచుండగా, అగ్నిస్తంభము, ఆ గదిలోనికి రావటము వారు గమనించారు, అది కదులుచూ తిన్నగా ఆ టేప్ రికార్డర్ పై నిలిచింది. మరియు వారు వెళ్ళి కెమెరా తెచ్చి, దాని చిత్రమును తీసియున్నారు. సరిగ్గా అదే, అగ్నిస్తంభము అక్కడ యున్నది, తిన్నగా ఇక్కడను వ్రేలాడుచున్నది. కాబట్టి మేము దానిని పెద్దదిగా చేసి, ఆ ప్రకారము మీరు చూడగలుగునట్లు, ప్రకటన బోర్డుపై యుంచుతాము.

25 దేవుని యొక్క కృప ఈ దినమున, మనలను ఆయన సన్నిధిలోనికి తెచ్చియున్నందుకు, మనము ఎంతో కృతజ్ఞులమైయున్నాము. ఇప్పుడు ఇంకా ఎన్నో విషయములను బట్టి మనము కృతజ్ఞులమైయున్నాము.

26 నేను ఇక్కడ కొన్ని వ్రాతలను, ఏదైనా నేను మాట్లాడిన దానిపై వ్రాతలను కనుగొనగలిగినట్లైతే, లేక ఏదైనా నేను కనుగొనగలిగినట్లైతే, నేను ఆ వెనుక ఒక పుస్తకములో ఒక అంశమును వ్రాశాను. నేను ఒక దానిని కనుగొనగలిగినట్లైతే, బహుశా ప్రభువు, ఏదైనా చెప్పుటకు, నాకు దేనినైనా ఇస్తాడు, మనము ప్రార్థించుచుండగా.

ఇప్పుడు, మనము ఆదివారము కొరకు ఎదురుచూస్తున్నాము.

27 నేను వర్తమానములు మాట్లాడుచున్నాను, మరియు ఆదివారము, "నాకు మొర్రపెట్టనేల? ప్రజలతో మాట్లాడి ముందుకు వెళ్ళమని చెప్పు," అను అంశము మీద, మిమ్ములను ఇక్కడ ఎక్కువసేపు యుంచాను.

28 ఆదివారము స్వస్థతా కూటమున్నది, రోగుల కొరకు మనము ప్రార్థన చేస్తాము. మీరు రోగుల యొద్దకు రండి, మనము ప్రార్థించినపుడు, వారు స్వస్థత పొందకపోయినట్లైతే, అక్కడ తప్పక ఒక కారణము యుంటుంది. ప్రభువు చిత్తమైనయెడల, ఆదివారము ఉదయమున, నేను ఒక చిన్న ప్రసంగమును చేస్తాను. కాబట్టి నేను స్వస్థత కూటమును కలిగియుండి, ప్రజలందరి కొరకు ప్రార్థిస్తాను. ఆదివారము ఉదయమున బిల్లీపాల్ గాని మరి ఎవరైనా, ఆలయము తెరవబడినపుడు, ప్రజలు వచ్చుచుండగా, వారు ఎప్పుడు లోనికి వచ్చినా, వారికి ప్రార్థనా కార్డులను ఇస్తారు.

29 ఇప్పుడు నేను ప్రయత్నిస్తాను, ఏ కారణముల చేత కొందరు ప్రజలు స్వస్థతనొందరో, దేవుడు నాకు కొంత అంతర్ దృష్టిని ఇచ్చాడని నేను నమ్ముతాను. అది అవగాహన లేకపోవుట అని నేను నమ్ముతాను. బహుశా, ఆదివారం ఉదయమున, ప్రభువు చిత్తమైన యెడల, నేను దాని మీద మాట్లాడతాను.

30 ఇప్పుడు, బుధవారము రాత్రి ప్రార్థనా కూటము, చాలా చిన్న కూటము, మనమంతా ఏకమై ప్రార్థిస్తాము, ఒకరితో ఒకరము సహవాసము చేస్తాము.

31 కొన్నిసార్లు, ఈ దినమున నేను కనుగొన్న అతి గొప్ప విషయములలో ఒకటి ఏదనగా, యదార్థత లోపించుటయే అని, నేను నమ్ముచున్నాను. చూడండి? చూడండి? దేవుడు ఈ దినమున యేమి చేశాడో, జాన్ వెస్లీ దినములలో చేసియుంటే, లేక మార్టిన్ లూథర్ కాలములో చేసియుంటే ఏమయ్యేది? ఇప్పుడు ఆయన చేయుచున్న కార్యము, సంఘము ద్వారా, ఆత్మ ద్వారా, ప్రతి కదలిక రుజువు చేయబడింది, దాని యొక్క రసాయనము గుర్తించబడాలి. దేవుని యొక్క వాక్యము అది నెరవేరక ముందు దానిని చెప్పుచున్నది, దానిని ప్రకటించుచున్నది. తరువాత దానిపై కదిలి, ప్రవచిస్తూ, ఆయన చెప్పిన దానినే చూపుతున్నపుడు, ఖచ్చితముగా ఆయన ఏమి చెప్పాడో, అది పరిపూర్ణముగా నెరవేరుచున్నది. మనము ఇంకనూ కూర్చొని సోమరితనముతో ఆశ్చర్యపోవుచున్నాము. "మంచిది, ఆ భావము అది నేనేనా? మొత్తానికి దాని భావము సంఘమని ఆశ్చర్యపోతున్నామా? లేక నేను నిజముగా దానిలో చేర్చబడియున్నానా, అని ఆశ్చర్యపోవుచున్నానా?" ఆదివారము ఉదయమున, ఆ నియమములలో కొన్నిటిపై మాట్లాడతాను, అది కొంచెము మనలను వెలిగిస్తుంది.

32 ఈ రాత్రి, ఇక్కడకు రాకముందు, ఒక దానిని కనుగొని, దానిని చూశాను. నేననుకొన్నాను, "నేను అక్కడకు వెళ్ళినపుడు, ఒకవేళ సహోదరుడు నెవిల్, 'లేచి

మాట్లాడండి,' అని చెప్పి కూర్చోవడం జరిగితే?" చూడండి? "నేను కూర్చొని కొన్ని లేఖనములు వ్రాసుకొనుట మంచిదని అనుకొంటాను." కారణము నాకు తెలుసు, ఆయన ఒక చక్కని సోదరుడు-ఆయనను మనము మెచ్చుకొంటాము.

33 వాక్యము కొరకు మనము ప్రార్థించక ముందు, అక్కడ ఇద్దరు సోదరులను గుర్తించాలని నేను కోరతాను, కనీసము నేను వారి యొక్క పేర్లను సహితము పిలువలేను. వారు ఇక్కడ యున్నారు, నా స్నేహితులు. వారు సువార్త పొలములో బయటకు వెళుతున్న సేవకులు మరియు సువార్తికులు. వారు టేపు ద్వారా వర్తమానమును విన్నారు. వారు బయట శాఖాసంఘములలో యున్నారు, ఇద్దరు యవ్వనస్థులు, వారిలో ఒకరు ఎంత ఆసక్తిగా యున్నాడంటే, ఒక కూటము యొక్క ముగింపులో, చివరకు ట్యూసాన్ విమానము మీద వచ్చాడు. నేను బిజినెస్ మెన్స్ బ్రేక్ ఫాస్ట్ లో యున్నాననుకొంటాను. ఆ యవ్వనస్థుడు, చక్కని యవ్వనస్థుడు అక్కడకు వచ్చాడు.

34 వారు కాన్సాస్ నుండి వచ్చారు. నేను వారికి వివాహము చేయాలని ఎంతో దూరము నుండి ఇక్కడకు వచ్చారు. నేను దానిని మెచ్చుకొంటాను. నీ ప్రార్థనలయందు తగినంతగా నమ్మకముంచినవారు, దేవుడు నీ ప్రార్థన వింటాడని, జవాబిస్తాడని నమ్మికయుంచిన వారిని గూర్చి తలంచుట; యవ్వనస్థులు వారి జీవితమును ప్రారంభించుచున్నారు. నేను వారికి వివాహము చేయాలని వారు నిన్న ఇక్కడకు వచ్చినపుడు, ఇండియానా రాష్ట్ర చట్టము కోరునదేమనగా, వారికి రక్త పరీక్షలు సహితము అవసరమని నేను కనుగొన్నాను, వారికి వివాహము జరిగించుటకు ముందు, వారు మూడు దినములు వేచియుండవలసి వచ్చింది. కాబట్టి శుక్రవారము ఉదయము వరకు వారికి వివాహము జరిగించబడలేదు.

35 ఆ చివరలోయున్న మన సోదరుని నేను అడుగుతాను, అతను ఎవరో, అతని ప్రియమైన చిన్న స్త్రీ, మరియు తరువాత సోదరుడు.

36 [ఆ సోదరుడు చెప్పుచున్నాడు, "బ్రెన్హాం సోదరుడా, నీకు వందనములు. ఇక్కడ ఉండుట గొప్ప భాగ్యము. మరియు నేను సహోదరుడు రోగర్ ఓ నీల్ ను కన్సస్ లో నివసిస్తున్నాను, ఒక సువార్తకునిగా సువార్త పొలములో ప్రయాణిస్తూ ఉంటాను, 'యేసులో విశ్వాసం ద్వారా యేసు రక్షించును, స్వస్థపరుచును అని చెప్తూ ఉంటాను...?...' నేను ఎల్లప్పుడు ప్రయాణాలు చేస్తూ ఉంటాను...?... ఈమె నా కాబోయే భార్య పాట్రికా బ్రౌన్. మేము శుక్రవారము వివాహము చేసుకొనబోవుచున్నాము. ఇతడు నా సహ సువార్తికుడు మరియు జత పనివాడు, పేరు రొన్నీ హంట్, ఇక్కడ చివరలో ఉన్నాడు. మరియు ఈమె ఇతని యొక్క కాబోయే భార్య కారెల్...?...మరియు ఇక్కడ ఈ రాత్రి ఉండుటకు సంతోషముగా ఉన్నాము."—ఎడి.]

37 మీకు చాలా వందనములు. నిశ్చయముగా ఈ యవ్వన ప్రతినిధులను ప్రభువైన యేసు పనికొరకు, వారి పనిలో వేగిరపర్చుటకు దేవుని దీవెనలను వారిపై కోరుచున్నాను. ప్రభువు యొక్క రాకడ కొరకు కనిపెట్టుచుండగా, యవ్వనస్థులు, యవ్వన స్త్రీలు, క్రీస్తును సేవించుటకు, వారి హృదయములలో ఉద్దేశించుటను చూచుట, ఈ రీతిగా పైకి లేచుటను చూచుట, నా హృదయమును పులకింపచేస్తుంది; నేను ఆశ్చర్యపోవుచున్నాను. నా సహోదరుడా, నా సహోదరీ, ప్రభువు మిమ్మును సమృద్ధిగా దీవించునుగాక.

38 ఇప్పుడు మనము ఆ చిన్న గ్రంథములోనికి తిరుగుదాము, నేను ఎన్నడూ నా జీవితములో ఆ గ్రంథములో నుండి మాట్లాడలేదు, దానిలో ఒకే అధ్యాయమున్నది, అదే ఫిలేమోను గ్రంథము.

39 నేను కొంచెము ఐరిస్ వాడను, కొన్ని పళ్ళను వాటి స్థానములో పట్టుకొనుటకు, నా క్రింద పళ్ళ చుట్టూ ఒక వైరు యున్నది. కొన్నిసార్లు ఈ పేర్లను నేను సరిగ్గా ఉచ్చరించలేను, అవి ఏమైయున్నవో నేను ఎరిగినప్పటికీ, నాకు విద్య లేని కారణమున, కొన్నిసార్లు నేను వాటిని సరిగా ఉచ్చరించలేను. కాబట్టి "ఫిలేమోను," అని ఎవరో వెనుక చెప్పారు, అది సరియైన ఉచ్చారణ అని నేను అనుకొంటాను.

40 ఇప్పుడు, మొదట వచనము, దాని నుండి ఒక మాట గానీ, రెండు మాటలు గానీ నేను తీసుకొంటాను.

*క్రీస్తుయేసు ఖైదీయైన, పౌలు,...*

41 ప్రభువు చిత్తమైన, ఒక అంశముగా ఈ రాత్రి నేను వాడుకొనబోయేది అదియే: *ఒక ఖైదీ.*

42 ఇప్పుడు, పౌలు తన్ను తాను ఒక ఖైదీగా సంబోధించుకొనుచున్నాడు, నీవు దీనిని కనీసము ఊహించుట కష్టము. ఒక స్వతంత్రుడుగా పుట్టిన మనిషి పరిశుద్ధాత్మతో నింపబడియున్నాడు, కాని ఇంకనూ అతను తన్ను తాను "ఖైదీగా" పిలుచుకొనుచున్నాడు.

43 కొరింథీయులను సంబోధిస్తున్నప్పుడు, "యేసుక్రీస్తు అపొస్తలుడైన పౌలు," అని మనము కనుగొంటాము. మరొకసారి, "యేసుక్రీస్తు దాసుడైన పౌలు, దేవుని చిత్తము వలన," అని తిమోతితో మాట్లాడుచున్నప్పుడు, ఒక్కొక్కరితో వేరువేరుగా, ఇక్కడ ఫిలేమోనుతో మాట్లాడుచున్నప్పుడు, అతడన్నాడు, "యేసుక్రీస్తు ఖైదీయైన పౌలు." "పౌలు ఒక అపొస్తలుడు," ఒక రాత్రి నేను దాని మీద బోధించగోరుచున్నాను. "పౌలు, ఒక దాసుడు," మీద బోధిస్తాను. తరువాత, "పౌలు, ఒక ఖైదీ."

44 కాని, ఈ రాత్రి, ఈ అంశములలో ఒక దానిని సరిగ్గా తీసుకొనుటకు, కొన్ని గంటలు పడుతుంది, "పౌలు, ఒక ఖైదీ," అను అంశమును ఈ రాత్రి నేను తీసుకుంటాను: *ఒక ఖైదీ.*

ఇప్పుడు ఒక్క క్షణము తలలు వంచుదాము.

45 ప్రభువైన యేసు, ఏ మనిషియైనా భౌతికమైన సామర్థ్యముతో, ఈ బైబిలు యొక్క పుటలను వెనుకకు లాగవచ్చు. కాని పరిశుద్ధాత్ముడు మాత్రమే, అది ఉద్దేశించబడిన దానికి, దానిని వెలుగులో అనువదించును. ఇది ఏమైయున్నదో, ఆయన వచ్చి, దానిని గ్రహించుటకు, మాకు సహాయము చేయాలని, మేము అడుగుచున్నాము, ఈ గొప్ప, బలమైన ప్రవక్త, పౌలు సంబోధించిన దానిని, ఇంకను అతడు తన్ను తాను, "ఒక ఖైదీ," అని పిలుచుకొనుచున్నాడు. మేము ఆయన కొరకు కనిపెట్టుచుండగా, పరిశుద్ధాత్ముడు దీనిని మాకు బయలుపర్చునుగాక, యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్.

46 నేను ఊహించగలను, పౌలు ఈ ఉత్తరాన్ని ఫిలేమోనుకు వ్రాసినపుడు, ఒక ఖైదీగా అతడు జైలులో కూర్చొనియున్నాడు, ఆ పట్టణము యొక్క చెరసాలలో కూర్చొనియున్నాడు. అతని యొక్క స్థితిని బట్టి, వాక్యభావము ఏమిటో అతడు ఎరిగియున్నాడు. అతడు ఇనుప కడ్డీల ద్వారా ముట్టడి వేయబడియున్నాడు. ఎవరైనా అతనిని స్వేచ్ఛగా విడిచిపెడితే తప్ప, అతడు స్వేచ్ఛగా బయటకు వెళ్ళలేడు. ఒక ఖైదీగా యుండుట అనగా ఏమిటో అతడు ఎరిగియుండెను. మరలా, ఈ అపొస్తలుడు ఖచ్చితముగా తన ప్రస్తుతపు స్థితిని గూర్చి, భౌతికముగా జైలులో కూర్చుండుటను గూర్చి సంబోధించలేదు కానీ అతను ఆత్మను గూర్చి, అతని ఉనికిని గూర్చి, అతని చిత్తమును గూర్చి, యేసుక్రీస్తుకు ఖైదీగా యుండుటను గూర్చి, అతడు సంబోధించుచున్నాడని నేను నమ్ముచున్నాను.

47 మనకు ఇష్టమైన నిర్ణయమును తీసుకొనుటకు, ఒక స్వేచ్ఛా సమ్మతితో కూడిన నైతిక బాధ్యతగల కర్తగా మనమందరము జన్మించియున్నాము. దేవుడు న్యాయముగా దానిని చేశాడు. కారణము, ప్రతి మనిషిని ఆయన అదే అదే ఆధారముపై యుంచవలెను, లేనిచో మొదట మనిషిని ఆయన తప్పు ఆధారముపై ఉంచినట్లే, అదేమనగా స్వేచ్ఛా సమ్మతితో కూడిన నైతిక బాధ్యతపై అతడు ఉంచబడ్డాడు. చూడండి? ఈ రాత్రి సరిగ్గా మనము ఆదాము మరియు హవ్వల వలే యున్నాము. అక్కడ వేరైనది లేదు, తప్పు మరియు ఒప్పు మనలో ప్రతీ ఒక్కరి ముందు ఉంచబడింది. మరణము మరియు జీవము, మనము మన ఎంపికను చేయవచ్చు; దానిని చేయుట నీ ఇష్టము. చూడండి?

48 ఆ విధముగానే ఆదాము మరియు హవ్వ ను చేశారు, చూడండి, వారు తప్పు ఎంపికను చేశారు. దానిని బట్టి, మొత్తం మానవాళినంతటిని మరణము క్రింద, మరణపు జరిమాన క్రింద యుంచారు.

49 తరువాత దేవుడు మానవ రూపములో దిగి వచ్చి మరణమును భరించి, మరణము యొక్క జరిమానాను చెల్లించాడు. ఇప్పుడు ఆయన ఏలికను, విడుదల పొందుగోరు వారు, స్వతంత్రులుగా వెళ్ళవచ్చును.

50 ఇప్పుడు, ఆదాము మరియు హవ్వను తీసుకొన్న, అదే విధానములో మనలను ఆయన తీసుకొన్నట్లైతే, మనలను దేని ద్వారానో లాగి, “నీవు కోరినా లేక కోరకపోయినా నిన్ను రక్షిస్తాను,” అని అంటే, అప్పుడు ఆయన ఆదాము మరియు హవ్వను తప్పు ఆధారముపై యుంచియున్నాడు, చూడండి. కాని మనలో ప్రతీ ఒక్కరు, ఈ దినమున, మరణము మరియు జీవము మధ్య ఎంపిక చేసికొనవలసియున్నది. మనము దానిని చేయగలము.

51 నేను ఇప్పుడే చెప్పినట్లుగా, నీవు ఖచ్చితముగా ఏ వైపునయున్నావో, నీ జీవితము రుజువు చేస్తుంది. నీవు ఏ వైపున యున్నావని చెప్పినా నేను లెక్కచెయ్యను, నీవు ఏమి చేస్తావో, ప్రతిరోజు, నీవు ఏమైయున్నావో అదే రుజువుచేస్తుంది. పాత సామెత మీరు విన్నారు, “నీ జీవితమే ఎంతో బిగ్గరగా యుంటుంది, నీ సాక్ష్యమును నేను వినలేను.” చూడండి, నీ చర్యలే ఎంతో బిగ్గరగా యుంటాయి.

52 నేను ఎల్లప్పుడు కేకలు వేయుటయందు, ఎగురుటయందు నమ్మికయుంచను. కాని నేను ఎల్లప్పుడు చెప్తాను, “నీవు జీవించుచున్నదాని కంటే

ఎత్తుగా ఎగరవద్దు, 'ఏలయనగా ప్రపంచము దానిని గమనించుచున్నది." నీవు చూడు? నీవు తప్పక నీవు జీవించినంత ఎత్తే ఎగురు, కారణము ఎవరో నిన్ను గమనించుచున్నారు.

53 ప్రజలు సంఘమునకు రారు. అనేకమంది, దానిని చేయరు. వారిలో సంఘమునకు రానివారు, యదార్థవంతులున్నారు. వారు సంఘములో ఎంతో చెడును చూసియున్నారు, చివరకు వారు దానితో చేసేది ఏమీలేదు. అనేకసార్లు, దాని మీద చప్పటి తలంపుతో మనము మాట్లాడుచున్నాము, నీవు కనీసము వారిని నిందించలేవు, చూడండి, కారణము ప్రజల ప్రవర్తనను బట్టి, వాళ్ళు తమ్మునుతాము క్రైస్తవులమని పిలుచుకొంటారు. ప్రపంచమునకు అతిపెద్ద అడ్డు బండగాయున్న వారెవరనగా, తాము క్రైస్తవులమని చెప్పుకొనుచూ వారి ఒప్పుకోలుకు భిన్నమైన జీవితమును జీవించు స్త్రీ, పురుషులు. ఖచ్చితముగా సత్యము.

54 తీర్పునొద్ద నిరాశలు ఉండబోవుచున్నవి. ఒక పాపి, ఒక జూదగాడు, ఒక వ్యభిచారిణి, ఒక దొంగసారాయి విక్రయించేవాడు, "నిత్యాగ్నిలోనికి పొండి," అను వారి శిక్షను వినుటకు, వారు నిరాశ చెందరు. అతడు నిరాశ చెందడు. కానీ ఒకరకమైన సంఘ ఒప్పుకోలు వెనుక, తన్నుతాను దాచుకొనుటకు ప్రయత్నించువాడే, ఆ కుర్రవాడే తీర్పు దినమున నిరాశ చెందబోవుచున్నాడు. చూడండి? ఒక క్రైస్తవుడిగా చెప్పుకొంటూ, మరొక రీతిగా జీవించువాడు అతడు అలాటి ఒప్పుకోలును కనీసము చేసి, దానిని ప్రారంభించి, మరొక భిన్నమైన జీవితమును ప్రారంభించుట కంటే, అతడెన్నడూ ఆ ఒప్పుకోలును చేయకుండుటయే మంచిది. నేను ఒక క్రైస్తవుడనని చెప్పుకొనుచూ, మరొక రీతిగా జీవించువాడే, మనము కలిగియున్న అతి గొప్ప అభ్యంతరపరచు బండ.

55 ఎల్లప్పుడు, అద్భుతములను చేయుటకు నీవు ఎంత శక్తిని కలిగియున్నావో అని, నీ జీవితమునకు తీర్పు తీర్చుకొనవద్దు. వాక్యములో మనకు ఎంత జ్ఞానమున్నదని మనకు మనము తీర్పు తీర్చుకొనలేము. కాని ఎల్లప్పుడూ వెనుకకు చూసి, నీ జీవితము యొక్క లెక్కను తీసుకొని, ప్రస్తుతము నీ జీవితము ఏ రకమైన ఫలమును ఫలించుచున్నదో చూచుకొనుము. చూడండి?

56 కొద్ది కాలము క్రితము, ఆరిజోనాలోని ఫినిక్స్ లోని బిజినెస్ మెన్స్ మీటింగ్ లో క్రీస్తు యొక్క ప్రతిబింబము, క్రైస్తవ జీవితమును ప్రతిబింబించుటను గూర్చి నేను బోధించియున్నట్లుగా. నేను కెంటక్కీలో జన్మించానని చెప్పాను, విశేషముగా నేను బాలుడుగా యున్నప్పుడు, అది చాలా పురాతన స్థలము. ఈ కుర్రవాడు, ఎన్నడూ మనము కలిగియున్నట్లుగా ఇంటిని కలిగియుండలేదు, ఇక్కడ మనము, చక్కని స్త్రీలు వారి వెంట్రుకలను సరిదిద్దుకొనుటకు అద్దములను కలిగియున్నాము, కాని ఇతడు ఒక చిన్న అద్దమును కలిగియున్నాడు, అది బయట చెట్టుకు కట్టబడియున్నది. అక్కడ వారి తల్లి, తండ్రి స్నానము చేయు బల్లయున్నది. ఆ చిన్న పాత అద్దము చూసి, అక్కడే వారు తల దువ్వుకొంటారు.

57 నిజానికి అలాటి గృహమునే మేము కలిగియున్నాము. పిల్లలమైన మేము, ఎవరైనా అద్దము చూడాలనుకొంటే ఆ బల్ల మీదకు ఎక్కి దానిని చూస్తాము, నేను ఒకసారి దానిని చెత్తలో నుండి ఏరి తెచ్చిపెట్టాను. అది కెంటక్కీలో కాదు, అది ఇండియానాలోని, యుటికా పైక్ వద్ద.

58 ఇప్పుడు, ఈ చిన్న బాలుడు ఎన్నడూ అద్దమును చూసియుండలేదు. కాబట్టి, అతడు తన అమ్మమ్మను దర్శించుటకు, పట్టణమునకు వచ్చియుండెను. అమ్మమ్మ ఇంటిలో పెద్ద అద్దమును కలిగియుండెను, అతడు మరొక బాలుడు తన ఎదురు నిలబడియుండుట చూసెను. ఇతడు పరుగెత్తుచున్నప్పుడు, ఆ చిన్న బాలుడును కూడా అద్దములో పరుగెత్తెను. కాబట్టి ఈ చిన్న బాలుడు ఏమి చేస్తాడో చూడాలని అతడు ఆగాడు. అతడు ఆగినపుడు, ఈ బాలుడు కూడా ఆగాడు. అతడు తన తలను ప్రక్కకు త్రిప్పినపుడు, ఈ కుర్రవాడు కూడా తలను ప్రక్కకు త్రిప్పెను. అతడు తన తలను గోకినపుడు, ఈ చిన్న బాలుడును తన తలను గోకెను. చివరగా, దానిని పరీక్షించుటకు దగ్గరగా వెళ్ళాడు. చుట్టూ తిరిగాడు. ఆశ్చర్యముగా, అతని తల్లి, అతని అమ్మమ్మ అతనిని గమనిస్తున్నారు. అతడన్నాడు, “ఎందుకు, అమ్మ, అది నేను” అన్నాడు.

59 కాబట్టి, నేనన్నాను, “మనము కూడా ఒక దానిని ప్రతిబింబించుచున్నాము.” చూడండి? మన జీవితము ప్రతిబింబించబడుచున్నది.

60 ఇప్పుడు, మనము నోవహు దినములలో జీవించియుంటే, మనము ఎవరి పక్షమున నిలబడేవారము? మోషే దినములలో మనము ఎవరి పక్షమున నిలబడేవారము? ప్రవక్తయైన ఏలీయా కాలములో, ప్రపంచమంతటా అధునాతన జనముగా, అధునాతన యెజెబెలు వలె అగాధములోనికి వెళ్ళినపుడు, యెహోవా సేవకులందరినీ లోక విధానములో ఆమె వదిలించుకొన్నప్పుడు, నీవు ఎవరి పక్షమున నిలబడేవాడవు? సంఘము మరియు యాజకులందరూ ఆమెకు మ్రొక్కుచుండిరి. నీవు పేరు ప్రఖ్యాతల వైపు నిలబడేవాడవా లేక ఏలీయా పక్షమున నిలబడేవాడవా?

61 ప్రభువైన యేసు దినములలో, ఈ పేరు ప్రఖ్యాతులు లేని వ్యక్తిని గూర్చి తలంచినపుడు, ప్రపంచము ద్వారా విద్యనభ్యసించని వ్యక్తి, ఆయన ఏ పాఠశాలకు వెళ్ళినట్లు, ఏ వేదాంత పాఠశాలకు ఆయన వెళ్ళినట్లు వారు కనుగొనలేదు. తరువాత “అక్రమమైన జన్మ,” అను పేరుతో పెంచబడినవాడు. ఆయన బయటకు వచ్చి, వారికి నేర్పబడిన దానికి వ్యతిరేకముగా, సువార్తను బోధించుచున్నాడు. మరియు సేవకులను, వారి సంస్థలను దోషులు అని తీర్పు చేయుచున్నాడు.

62 అప్పుడు, సంస్థలు ఒక ప్రకటన చేసియున్నవి, “ఎవరైనను కనీసము ఈ పేరుగాంచిన ప్రవక్త మాటలు వినుటకు వెళ్ళినట్లైతే, అట్టివారిని మేము సమాజ మందిరములలో నుండి వెలి వేస్తాము,” అన్నారు. అది ఒక నైతిక పాపము. అందుకు వారు లెక్క చెప్పవలసియున్నది. కేవలము గొర్రెపిల్ల రక్తము క్రింద మాత్రమే వారు ఆరాధించగలరు. వారు ఈ బలిఅర్పణ దగ్గరకు రావలసియున్నది లేనిచో వారు బహిష్కరించబడినవారు, అది ఎలాటి గొప్ప సంగతి.

63 ఈ మనిషి అలాటి దానిని లెక్కించలేదు. ఇంకనూ ఆయన పరిపూర్ణముగా లేఖనముతో యున్నాడు, అయితే వాళ్ళు దానిని ఎరిగిన మార్గములో కాదు. నీవు ఎవరి పక్షము వహించేవాడవు? చూడండి? ఇప్పుడు, నీవు జీవిస్తున్న జీవితము, అప్పుడు నీవు ఏమి చేశావో దానిని ప్రతిబింబిస్తుంది, కారణము నీవు ఇంకను అదే ఆత్మతో నింపబడియున్నావు. చూడండి? ఇప్పుడు వారితో నీవు వారి పక్షము తీసుకొంటే, అప్పుడు నీవు దానిని చేసియుండేవాడవు, ఏలయనగా ఇప్పుడు నీలోయున్న అదే ఆత్మ, అప్పుడు యున్న ప్రజలలోయున్నది. చూడండి?

64 దయ్యము ఎన్నడూ తన ఆత్మను తీసుకోడు; వాడు ఒక మనిషి నుండి మరొక మనిషిలోనికి వెళతాడు.

65 దేవుడునూ ఎన్నడూ తన ఆత్మను తీసుకొనడు. అది ఒకరి నుండి మరొకరికి వెళుతుంది. చూడండి?

66 కాబట్టి, ఏలీయా మీద యున్న అదే ఆత్మ, ఎలీషా మీదికి వచ్చింది. అదే ఆత్మ బాప్తిస్మమిచ్చు యోహాను మీదికి వచ్చింది.

67 పరిశుద్ధాత్ముడు, క్రీస్తు మీదయున్నాడు, మరలా శిష్యుల మీదకు వచ్చాడు, ఇంకా క్రిందకు, ప్రజల మీదకు వస్తూనే యున్నాడు. దేవుడు ఎన్నడూ తన ఆత్మను తీసుకొనడు.

కాబట్టి, ఎంపిక చేయటానికి అక్కడే మనము విడవబడ్డాము.

68 ఇక్కడ పౌలు దేనిని గూర్చియైనా విచారించుట గానీ, లేక తాను ఒక ఖైదీగా యున్నానని బాధపడుచూ చెప్పుట గానీ నేను చూడను. కానీ తన్నుతాను సంబోధించుకొనుచున్నాడు...పౌలు ఈ ఉత్తరాన్ని కలముతో వ్రాశాడని నేను నమ్ముతాను, దానిని వ్రాయుటకు పరిశుద్ధాత్ముడే కారకుడయ్యాడు. బహుశా, ఈ రాత్రి వరకు, పౌలు దీనిని ఎందుకు చేశాడో చూపుటకు, మన అంశము నుండి, దాని సందర్భమును తీయుటకు కారణము, అది లేఖనానుసారమైనది, మరియు లేఖనానుసారమైనది నిత్యమైయున్నది. ఈ చెత్తతోయున్న చెరసాలలో కూర్చొని, తన సహచరుడైన, సోదరునికి, అతడు "యేసుక్రీస్తు యొక్క ఖైదీ" అని వ్రాయుచున్నాడని నేను నమ్ముతాను. కాబట్టి, ఆయన చుట్టూ ఏమియున్నదో, చూచుట ద్వారా దానిని వ్యక్తపర్చుచున్నాడు. ఇప్పుడు, అతడు జైలులోయున్నాడు, ఈ క్రీస్తు యొక్క సేవకునితో, అతనితోయున్న ఒక పరిచారకునితో. అతడు మాట్లాడుచున్నది అది కాదు. యేసుక్రీస్తు యొక్క వాక్యమునకు అతడు ఒక ఖైదీగాయున్నాడని, అతడు మాట్లాడుచుండెను, కారణము క్రీస్తు వాక్యమైయున్నాడు.

69 పౌలు, అతని దినమున ఒక గొప్ప వేదాంత పండితుడైయున్నాడు. అతడు గొప్ప ఆత్మను కలిగియుండెను. అతని దినమునయున్న అతి గొప్ప పాఠశాలలో ఒకదానికి వెళ్ళి, అతని దినమున యున్న గొప్ప పండితుడైన గమలీయేలు అను పేరు గలిగిన మనిషి ద్వారా అతడు తర్ఫీదు పొందియున్నాడు. ఉదాహరణకు మనము చెప్పునట్లు, వీటిన్, లేక బాబ్ జోన్స్, లేక ఒక గొప్ప మూల సిద్ధాంతపు పాఠశాల. ఒక వాక్య పరిచారకునిగా అతడు నేర్పించబడ్డాడు. అతడు బాగా చదువుకొన్నాడు, చురుకైనవాడు, ఒక గొప్ప ఆశగల తెలివైన బాలుడు, బహుశా ఒక దినమున తన ప్రజలకు ఒక యాజకుడిగా గానీ లేక ఒక ప్రధాన యాజకుడిగా గానీ మారతానని అనుకొన్నాడు.

70 అతడు ఒక ఆశను కలిగియున్నాడు. తరువాత ఈ గొప్ప ఆశను బట్టి చూస్తే, అతని జీవితమంతా తర్ఫీదు పొందియున్నాడు, బహుశా ఎనిమిది లేక పది సంవత్సరముల వయస్సు నుండి ముప్పయి, ముప్పయి ఐదు సంవత్సరముల వయస్సు వరకు తర్ఫీదు పొందాడు, అతడు కళాశాల విద్యను, ఉన్నత విద్యలో పట్టభద్రుడయ్యాడు, అతడు అన్ని డిప్లొమాలను, సమస్తమును కలిగియున్నాడు, సేవకులతో యెరూషలేములోని యాజకునితో సహితము మంచివాడిగా

నిలబడియున్నాడు. అతడు అతనికి అప్పగించబడిన వ్యక్తిగతమైన ఆదేశములను కలిగియుండెను, ఈ గొప్ప సౌలుకు అప్పగించబడ్డాయి, "దమస్కుకు వెళ్ళి, అతడు చెప్పే దానికి వ్యతిరేకముగా దేవునిని ఆరాధించేవారిని, బంధించి జైలులో పెట్టాలి." అతడు కోరినట్లైతే, వారిని మరణమునకు అప్పగించటానికి అతడు ఆదేశములను పొందాడు. అతడు గొప్ప ఆశను కలిగియున్నాడు.

71 ఇప్పుడు, అతడు దేనికొరకు తర్ఫీదు పొందాడో, వాటన్నిటిని దేవుడు అతని నుండి తీసివేసెను. చూడండి? అతని యొక్క ఉద్దేశము కొరకు, తన తండ్రి తన డబ్బును ఖర్చు పెట్టియున్నాడు, తన తల్లి మరియు తండ్రి యొక్క ఉద్దేశములన్నీ అతని నుండి తీసివేయబడ్డాయి, కారణము దేవుడు అతని కొరకు ఒకదానిని కలిగియుండెను. అందుచేత, అతడు తన జీవితములో కలిగియున్న ఉద్దేశము నుండి, ఒక ఖైదీగా యున్నాడు, మరియు యేసుక్రీస్తుకు ఖైదీగా మారాడు, ఆయన వాక్యమై యున్నాడు.

72 దమస్కు మార్గము సౌలును మార్చివేసింది. బహుశా, పదకొండుగంటల సమయములో అతడు వెళుతూ యుండగా, అతడు మొత్తబడ్డాడు. ఒక స్వరము ఈలాగు చెప్పుట విన్నాడు, "సౌలా, నన్ను ఎందుకు హింసించుచున్నావు?" అతడు పైకి చూశాడు, మళ్ళీ పైకి చూశాడు, ఒక యూదుడై యుండి, ఆ అగ్నిస్తంభము ప్రభువైయుండి ఇశ్రాయేలు ప్రజలను నడిపియున్నాడని అతడు ఎరిగియుండెను. అది ఏమైయుండెనో అతడు ఎరిగియుండెను.

73 గుర్తుంచుకోండి, ఈ హెబ్రీయుడు దేనినైనా, "ప్రభువు", అని ఎన్నడూ పిలిచియుండలేదు, పెద్ద అక్షరాలలో L-o-r-d, ప్రభువు, ఎలోహీం, అది అదేయై యున్నదని తృప్తి చెందితేనే తప్ప, కారణము అతడు తర్ఫీదు పొందిన వేదాంత పండితుడు. అతడు పైకి చూసినపుడు, ఈ వెలుగును అతడు చూశాడు, ఆ వెలుగే అరణ్యము గుండా ఆయన ప్రజలను నడిపియున్నది, అతడన్నాడు, "ప్రభువా," ఎలోహీం, పెద్ద అక్షరాలలో L-o-r-..."ప్రభువా నీవు ఎవరవు?"

74 "నేను యేసును" అని చెప్పుట ఈ వేదాంత పండితునికి తప్పక ఎలాటి ఆశ్చర్యముగా యుంటుంది, ఆయనకే అతడు వ్యతిరేకమైయున్నాడు. ఎలాటి మార్పు! ఓ, అది తప్పక ఎంత భయభ్రాంతిగా యుండియుంటుంది. అతని ఉద్దేశములన్నిటినీ, ఒక్కసారిగా కనుగొన్నప్పుడు, అకస్మాత్తుగా, అతడు హింసిస్తూయున్నాడు. అతని ఉద్దేశములు, అతడు ఉద్దేశించిన ముఖ్యమైన దాని నుండి, ఎంతో దూరముగా తీసుకొని వెళ్ళినవి. "నేను యేసును," అని ఆయన చెప్పినప్పుడు, అది ఎలాటి ఒక గొప్ప దిగ్భ్రాంతిగా, ఈ అపొస్తలునకు ఉంటుంది, "నన్ను ఎందుకు హింసించుచున్నావు?" ఆయననే అతడు హింసించుచున్నాడు.

75 ఒక చిన్న దృష్టాంతమును మనము ఇక్కడ విడుద్దాము. నీవు చూడు, వారు సంఘమును ఎగతాళి చేయుచుండగా, వారు నిజముగా సంఘమును ఎగతాళి చేయుటలేదు, వారు యేసునే ఎగతాళి చేయుచున్నారు. "నన్ను ఎందుకు హింసించుచున్నావు?" సౌలు తన జ్ఞానమంతటితో, ఈ చిన్న గుంపును హింసించుచున్నప్పుడు, అతడు తాను సేవించుచున్నానని చెప్పుకొనుచున్న ఆ దేవునినే హింసించుచున్నట్లు అతడు ఎలా నమ్మాడు? నేను దాని వివరణలోనికి వెళ్ళుట లేదు, నా భావము ఏమైయున్నదో తెలుసుకొనుటకు, మనము

బాగా తర్ఫీదు పొందినవారమని నేను ఆలోచిస్తాను. అదే ఈ రోజున సంభవించుచున్నది.

76 పౌలు తన అజ్ఞానము ద్వారా, అతడు హింసించుచున్న, వారి దీనత్వముతో ఈ మనిషిని ఇదివరకే ప్రభువుగా అంగీకరించిన, విద్యలేని గలిలియుల కంటే ఎంతో చురుకైనవాడు, మరియు తెలివిగలవాడు. కాని, పౌలు తన గొప్ప బోధతో తన తెలివితేటలతో, దానిని అంగీకరించలేకపోయాడు. ఈ మార్గములో, అది అతనికి తప్పక ఎలాటి మార్పుయైయున్నది. అతడు గ్రుడ్డివాడుగా మొత్తబడ్డాడు, ఆ ప్రకారము అతడు తన పనిని కొనసాగించలేడు, కాబట్టి అతడు తిన్నని అను ఒక వీధికి, ఒకరి గృహమునకు నడిపించబడ్డాడు.

77 అప్పుడు, అననీయా అను పేరుగల ప్రవక్త, అతడు రావటం, అతడు ఎక్కడున్నాడో దర్శనములో చూశాడు. అక్కడకు వెళ్ళి అతనిని చూశాడు. "సోదరుడా, సౌలా, మార్గములో నీకు ప్రత్యక్షమైన ప్రభువు, నీ మీద చేతులను ఉంచి, నీవు దృష్టిని పొంది, పరిశుద్ధాత్మతో నింపబడవలెనని, నన్ను పంపియున్నాడు."

78 చూడండి, అతడు ఇక్కడ యున్నాడు, అది తప్పక పౌలుకు ఎలాటి కార్యముగా యుంటుంది! చూడండి? అతడు తర్ఫీదు పొంది, చేయవలసియున్నదానంతటికి వ్యతిరేకముగా మారింది. కాబట్టి, ఇప్పుడు అతడు కలిగియున్న విద్య అంతటితో, అతడు సరిగ్గా సున్నాగా మారాడు.

79 ఇప్పుడు, అతడు ఒక అనుభవాన్ని పొందాడని ఎరిగియుండెను. కాబట్టి, ఇక్కడ మనకు మరొక మంచి పాఠమున్నది, అదేమనగా, అనుభవము మాత్రమే చాలదు అది తప్పక ప్రభువు యొక్క వాక్య ప్రకారమైయుండాలి. కాబట్టి, అతడు దీనిని చూసిన తరువాత, అది ఎంతో గొప్పదైయున్నదని, దానిని ఎవరో అతని ముందు స్వీకరించియున్నారని ఎరిగినవాడై, అరేబియా అరణ్యానికి వెళ్ళి, మూడున్నర సంవత్సరములు తీసుకొని, అక్కడ అతని అనుభవము లేఖనానుసారమై యున్నదో లేదో పోల్చుకొన్నాడు.

80 ఇప్పుడు, "బాగుంది, అతడు అది కొంచెము గాలి విసిరినట్లుంది," అని ముందుకు వెళితే? "నేను నా జ్ఞానమునే వెంబడిస్తాను" అంటే?

81 ఇప్పుడు, ఒక ఖైదీగా, ఒక చెరగా అతడు మారవలసియుండెను. కాబట్టి దానిని పోల్చిన తరువాత, దానిని చూసి, ఆశ్చర్యములేదు, అతడు ఒక మాదిరిగా హెబ్రీ పత్రికను వ్రాశాడు. చూడండి? మూడున్నర సంవత్సరములు అక్కడ యుండి, వాక్యములో ఉంచబడి, ఆయనను పిలిచిన ఆ దేవుడే, ఆయన తెలివితేటలన్నియూ మార్చివేసి, అతనిని వెనుకకు తీసుకొని వెళ్ళుచున్నాడు, అతడు ఎన్నడైన తలంచినదంతా, అతడు నేర్చుకొన్నదానినంతా మార్చివేయుచున్నాడు. అతని ఉద్దేశములన్నిటినీ అతని నుండి తుడిచివేసియున్నాడు, అప్పుడు అతడు ఒక ఖైదీగా మారాడు. దేవుని యొక్క ప్రేమ ఎంత అమోఘమైయున్నదనగా, ఎలాటి ప్రత్యక్షత, చివరకు అతడు దానినుండి దూరముగా వెళ్ళలేకపోయాడు.

82 అదే దేవునిని కలుసుకొను ప్రతి నిజమైన విశ్వాసి యొక్క నిజమైన అనుభవమైయున్నది. నీవు ఎంత గొప్ప దానితో సంఘమునకు

వచ్చియున్నావనగా, నీవు సమస్తము నుండి దూరముగా వెళ్ళి, దీనికి నిన్ను నీవు చెరగా, ఒక ఖైదీగా చేసుకొన్నావు.

83 ఒకసారి అది వ్యక్తపర్చబడింది, యేసు చెప్పాడు, "పరలోక రాజ్యము ముత్యములను కొను ఒక మనిషిని పోలియున్నది. తరువాత అతడు ఆ గొప్ప ముత్యమును కనుగొన్నప్పుడు, ఆ ఒక్క ముత్యమును కొనుటకు, తన యొద్దనున్న సమస్తమును అమ్మివేసెను."

84 అది ఆలాగునే ఇక్కడయున్నది. నీవు తెలివిగల ఆలోచనను కలిగియున్నావు. నీవు ఒక వేదాంతపరమైన ఆలోచనను కలిగియున్నావు; కాని అది ఆ సమయమునకు వచ్చినపుడు, నీవు నిజమైన దానిని నిజముగా కనుగొన్నప్పుడు, నీవు సమస్తమును అమ్మివేసి, నిన్ను నీవు దీనితో మూసివేసుకొంటావు.

85 అది ఏమైయున్నదో పౌలు ఎరిగియుండెను, అతడు ఒకదానికి జీను కట్టబడియుండెను. ఒక గుఱ్ఱమునకు జీను కట్టునట్లుగా, అది దేనినో లాగవలసియున్నది. మూడున్నర సంవత్సరములు అతని అనుభవమును బైబిలుతో పోల్చుతూ, అతడు దానిని ఎరిగియుండెను. దేవుడు అతనిని ఎన్నుకొన్నాడని, అతడు పరిశుద్ధాత్మ ద్వారా జీను కట్టబడి, అతడు పొందిన అనుభవము ద్వారా, అన్యుల యొద్దకు ఈ సువార్తను లాగవలసియున్నదని అతడు ఎరిగియుండెను. ఆత్మ, దానికై అది, అతనికి జీను కట్టింది.

86 ఈ రోజున, క్రీస్తు యొక్క సేవకులుగా, మనము జీను కట్టబడి, గాలము వేయబడ్డాము. మనము వెళ్ళలేము. మనము దానితో నడుము లోతుకు మునిగిపోయాము, వాక్యమునకు జీను కట్టబడ్డాము. ఎవరు ఏది చెప్పినప్పటికినీ లెక్క కాదు, నీవు దానికి జీను కట్టబడ్డావు. దానిని గూర్చి ఒకటి యున్నది, అదేమనగా నీవు దాని నుండి దూరముగా వెళ్ళలేవు. పరిశుద్ధాత్మ ద్వారా, నీవు కాడి కట్టబడ్డావు, నీవు వాక్యముతో కాడి కట్టబడ్డావు. ఎవరు ఏమి చెప్పిననూ లెక్క కాదు, అది వాక్యమైయున్నది. అది ఎల్లప్పుడు దానితో జీను కట్టబడియున్నది, దానితో కట్టబడియున్నది. ఆత్మ ద్వారా, వాక్యమునకు అతడు జీను కట్టబడ్డాడు.

87 అతడు అరేబియా ఎడారి వెనుక నేర్చుకొనియున్నాడు. అతని పూర్వపు అనుభవములు, అతని పూర్వపు కార్యములు, అతని పూర్వపు ఉద్దేశములు చించివేయబడియున్నవి.

88 ఈ రోజున, అక్కడే మనము దానిని కనుగొంటాము, మనము మొదటగా చించివేయబడాలి, మరియు చించివేయబడటం ప్రజలకు ఇష్టము లేదు. మెథడిస్ట్ సోదరుడు, కొంచెము మెథడిస్ట్ ఉపదేశమును పట్టుకొని యుండాలనుకొంటాడు. బాప్టిస్టు సోదరుడు, కొంచెము బాప్టిస్టు ఉపదేశమును పట్టుకొని యుండాలనుకొంటాడు. చూడండి? అయితే, క్రొత్తగా, నీవు తిరిగి జన్మించుట కొరకు, నీవు పరిపూర్ణముగా చించివేయబడవలసియున్నది. అక్కడ నుండి ఎత్తుకొని, పరిశుద్ధాత్మని నడుపనిమ్ము. "ఇప్పుడు, బాగుంది, నా తండ్రి, సంఘములోనికి వెళ్ళి, సంఘకాపరితో కరచాలనము చేశాడని అన్నాడు. అతడు ఒక మంచి నమ్మకమైన సభ్యుడు." అతని జాతికి అది బాగుగానే యుండియున్నది, కాని మనము మొరక జాతిలోయున్నాము. చూడండి? ఇప్పుడు మనము, ఈ దినము కొరకు బైబిలు కాలమునకు తిరిగి రావలసియున్నది.

89 యాజకులు కూడా జీను కట్టబడియున్నారు. కానీ, మీరు చూడండి, వారు మరొక యుగములోనికి రావలసియుండెను, మరియు వారు తమ యొక్క పాత జీనును చించివేసి, క్రొత్త జీనును ధరించుకొనుటకు విఫలమైరి.

90 దానినే ఈ రోజున మనము కనుగొంటాము, మనము సంఘశాఖా యుగము గుండా వచ్చియున్నాము. బైబిలు గుండా సంఘయుగములను రుజువు చేసియున్నాము. కానీ ఇప్పుడు మనము ఒక స్వేచ్ఛాయుగములోనికి వచ్చియున్నాము, అక్కడ పరిశుద్ధాత్ముడు తానే స్వయముగా దిగివచ్చి, తన్ను తాను సత్యమని రుజువుచేసుకొని, తన్ను తాను తెలియపర్చుకొని, ఆయన చేసిన ప్రతీ వాగ్దానమును నెరవేర్చుచున్నాడు. ఓ, అయ్యో! ఎలాటి గొప్ప సమయము!

91 మరొక విషయమును అతడు ఎరిగియుండెను, ఆయా స్థలములకు అతడు వెళ్ళలేడని ఎరిగియుండెను, దీనికి జీను కట్టబడియుండుటను బట్టి...అతడు వెళ్ళలేకపోయాడు. అయినను అతడు వెళ్ళాలనుకొన్నాడు. అతని ఆశ అతని సోదరుల మధ్యకు లాగియున్నదని అతడు ఎరిగియుండెను, అక్కడకు అతడు ఆహ్వానించబడ్డాడు, అయినను మరొకటి చేయవలసినదిగా అతడు ఆత్మలో ఒత్తిడి చేయబడ్డాడు. అతడు తన సొంతము కాదు.

92 బహుశా ఎవరో చెప్పవచ్చు, "బ్రదర్ సౌలు, బ్రదర్ సౌలు, మేము ఇక్కడ పెద్ద సంఘమును కలిగియున్నందున, నీవు ఇక్కడకు రావాలి. మేము అతి పెద్ద సంఘమును కలిగియున్నాము. నీకు మేము ఇచ్చే కానుకలు గొప్పగా యుంటాయి."

93 అయితే ఆత్మలో ఒత్తిడి చేయబడినవాడై, అతడనుకొన్నాడు, "అక్కడ నాకు ఒక సోదరుడున్నాడు. నేను అక్కడకు వెళ్ళి ప్రభువు యొద్దకు నడిపించాలి." కానీ, ఇంకనూ, ఆత్మ అతనిని మరొక చోటికి వెళ్ళుటకు ఒత్తిడి చేసింది. అతడు ఒక ఖైదీ. నిజముగా.

94 ఓ, దేవా, మా సొంత స్వార్థపరమైన కోర్కెల నుండి, మా సొంత తీర్పుల నుండి, మేము బాగుగా ఆలోచన చేయగలము, అను దానినుండి, యేసుక్రీస్తుకు మమ్మును ఖైదీలుగా చేయుము. "నేను యేసుక్రీస్తుకు ఖైదీని," అను మాట ఒక్క మాట.

95 గుర్తుంచుకోండి, ఆయన వాక్యమైయున్నాడు. చూడండి? ఎవరు ఏది ఆలోచన చేసినప్పటికి, అది వాక్యమైయున్నది. చూడండి? నీవు వాక్యమునకు ఖైదీవి అయినట్లైతే, ఏ సంఘశాఖ నిన్ను దాని నుండి ఊపలేదు. అది వాక్యమైయున్నది. అది ఎలా ప్రవర్తించుతుందో నీవును ఆలాగే ప్రవర్తించాలి.

96 ఇప్పుడు, అతడు కోరుకొన్న కొన్ని స్థలములకు వెళ్ళలేకపోయాడు, కారణము (ఎందుచేత?) ఆత్మ అతనిని అడ్డగించింది. మీకు గుర్తున్నదా, అనేకసార్లు, "అక్కడ నేను ఒక గొప్ప కూటమునుకలిగియుంటాను," అని కొన్ని స్థలములకు వెళ్ళాలని తలంచి ప్రయత్నించాడు, కాని ఆత్మ అతనిని అడ్డగించింది. ఇప్పుడు, పౌలు ఒక ఖైదీయైయున్నాడని తేటగా తెలియజేస్తూ రుజువు చేస్తుందా? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది.—ఎడి.] ఇప్పుడు, పౌలు ఒక ఖైదీయై యున్నాడని ఆత్మ ద్వారా ఆయన వాక్యమునకు జీను కట్టబడియున్నాడు! ఓ, అది నాకు ఇష్టము.

97 అతడు బంధించబడ్డాడు. దేవుని చిత్తమును చేయుటకు మాత్రమే, అతడు గొలుసుతో మరియు ప్రేమయను సంకెళ్ళ ద్వారా అతడు బంధించబడియున్నాడు. అతడు ఒక ఖైదీ. అతడు ప్రేమయను సంకెళ్ళతో, అతడు క్రీస్తుతో కాడి కట్టబడియున్నాడు. మరి దేనితో అతడు కాడి కట్టబడలేదు. అతడు ఆయనతో కాడి కట్టబడియున్నాడు. ఆయన ఎక్కడకు నడిపిస్తాడో, అక్కడికే అతడు వెళ్ళవలసియుండెను. గడ్డి ఎంత పచ్చగా యున్నప్పటికీ లెక్కకాదు, *ఈ* వైపుయైనా, ఆ వైపుయైనా, నాయకుడు మరియు కాడి వెళ్ళిన మార్గములో అతడు వెళ్ళవలసియుండెను.

98 ఓ, ఈ రాత్రి, బ్రెన్హాం టెబర్నికల్ లో యున్న మనము మన స్వార్థమునకు, మన సొంత ఆశయమునకు బంధీలుగా మారి, సంపూర్ణముగా మనలను మనము లోపర్చుకొని ఆయనతో కేవలము కాడి కట్టబడితే బాగుంటుంది. మిగిలిన ప్రపంచము, ఏమి తలంచినప్పటికీ లెక్కకాదు, మిగిలిన ప్రపంచము ఏమి చేసినప్పటికీ లెక్కకాదు, మనము ప్రేమ సంకెళ్ళతో జత కట్టబడ్డాము. మనము ఖైదీలము. “నా పాదములు ఎంతగా క్రీస్తుతో కాడికట్టబడినాయంటే, అవి డాన్సు వేయవు. నా కన్నులు ఎంతగా క్రీస్తుతో కాడి కట్టబడియున్నాయంటే, ఆ అధునాతనముగా వీధులలో బట్టలు చీల్చివేయబడిన వారు కనబడినపుడు, అది నా తలను ప్రక్కకు త్రిప్పివేస్తుంది. నా హృదయము ఎంత ప్రేమతో ఆయనతో కాడి కట్టబడియున్నదనగా, చివరకు కనీసము నా అభిలాష ఏమిటో నాకు తెలియదు. సరిగ్గా, ‘నీవు నన్ను ఎక్కడకు నడిపితే, అక్కడికే నిన్ను వెంబడిస్తాను,’ ప్రభువా. నేను ఒక ఖైదీగా యుంటాను.” చూడండి?

99 పౌలు, నిజముగా ఒక ఖైదీయైయున్నాడు. ఏ తప్పు మాట అతడు మాట్లాడలేదు. ప్రభువు కొరకు కనిపెట్టుటకు, మరలా, అతడు పరిశుద్ధాత్మ ద్వారా, తర్ఫీదు పొందియున్నాడు. అతడు ఒక మార్గములో తర్ఫీదు పొందితే, దేవుడు మరొక మార్గములో అతనికి తర్ఫీదు ఇచ్చాడు. ఆశయములు ఏమైనప్పటికీ లెక్కకాదు, ప్రభువు కొరకు కనిపెట్టవలెనని అతడు పరిశుద్ధాత్మ ద్వారా తర్ఫీదు పొందియున్నాడు.

100 ఇప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క సహాయము ద్వారా, నేను ఒకటి చూపిస్తాను. చూడండి? ఒక ఉదాహరణను తీసుకొందాము.

101 ఒక రోజున, పౌలు మరియు సీల, ఒక పట్టణములోని ఉజ్జీవ కూటములు జరిగిస్తున్నప్పుడు, ఒక చిన్న దయ్యము పట్టిన బాలిక అతని వెంబడి కేకలు వేస్తూ, అతనిని వెంబడిస్తుంది. సందేహము లేదు, ఒక అపొస్తలుడుగా, ఆ బాలికలో నుండి దురాత్మను గద్దించుటకు అతడు అధికారమును కలిగియున్నాడని ఎరిగియుండెను. కానీ నీవు గమనించావా? అతడు దినదినము కనిపెట్టాడు, అకస్మాత్తుగా ఒకరోజున పరిశుద్ధాత్ముడు అతనితో మాట్లాడి, “ఇదే సమయము” అన్నాడు.

102 అప్పుడు అతడన్నాడు, “ఓ దురాత్మ, ఆమెలో నుండి బయటకు రమ్ము.” చూడండి? ప్రభువు కొరకు కనిపెట్టుటకు అతడు ఎరిగియుండెను.

103 అక్కడే అనేకమంది వాక్యము మీద నిందను తెస్తున్నారు. ఒక ఆశయముతో వారు బయటకు వెళతారు. ఎన్ని ఉజ్జీవములు చప్పగా మారిపోయినవి, అలాటి

కార్యమును బట్టి, ఏలయనగా సువార్తికుడు, ప్రభువు ఏమి చెప్పనైయున్నాడో అని కనిపెట్టుట లేదు! వారిలో కొందరు అంటారు, “ఇక్కడకు రండి,” అనగానే వారు వెంటనే వెళ్ళిపోతారు, కారణమేమనగా “వెళ్ళు” అని ఆ సమాఖ్య చెప్పింది. కానీ పరిశుద్ధాత్ముడు దానికి వేరుగా ఏదో చెపుతాడు. ఇంకనూ ఆ మనిషి యొక్క ఆశయము, జిల్లా పెద్ద పాదిరి అవ్వాలని, మరేదో అవ్వాలని, ఒక పెద్దగా, లేక బిషప్ గా, లేక ఇంకా ఏదో అతనిని లాగుతుంది. “నీవు తప్పక వెళ్ళాలి.” ఇంకనూ అతనికి బాగా తెలుసు. పరిశుద్ధాత్ముడు చెప్పుచున్నాడు, “అక్కడకు వెళ్ళు.” చూడండి? అతడు తన సంస్థతో కాడి కట్టబడియున్నాడు. అతడు ఆ సంస్థకు ఒక ఖైదీగా యున్నాడు.

104 అతడు క్రీస్తుతో జతకట్టబడినట్లైతే, అతడు పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడతాడు. చూడండి? ఒక ఖైదీగా అతడు కాడి కట్టబడ్డాడు. ఇంకా ఏది ఏమి చెప్పినా ఏ భేదమును చెయ్యడు. అది మ్రోగెడు కంచును, గణగణలాడు తాళమునైయున్నది. అతడు కేవలము దేవుని యొక్క స్వరమును మాత్రమే వింటాడు. అది బయటకు వచ్చినపుడు మాత్రమే అతడు మాట్లాడుతాడు, అతడు ఇంకేమియు చెప్పడు.

105 ఎవరో అంటారు, “ఓ, ఓ, సోదరుడు జోన్స్!” సోదరుడు రాబర్ట్స్, లేక ఈ రోజున మన దేశములోయున్న గొప్ప మనుషులు, టామీహిక్స్ లేక ఓరల్ రాబర్ట్స్ లేక సోదరుడు టామీ ఆస్ బర్న్. ఆ గొప్ప సువార్తికులలో కొందరు. ఎవరో అంటారు “టామీ, నీవు ఒక గొప్ప దైవజనుడవు, ఇక్కడకు రా.” (లేక ఓరల్.) “అక్కడ నాకు ఒక చిన్నాయన ఉన్నాడు, అతడు బంధించబడి, రోగిగా యున్నాడు, నీవు ఇక్కడకు రావాలి, అతనిని స్వస్థపర్చుటకు నీవు బలమును కలిగియున్నావు.” చూడండి?

బహుశా పరిశుద్ధాత్ముడు అతనితో అంటాడు, “ఇప్పుడు కాదు.”

106 కానీ, ఇంకా, ఆ మనిషితోయున్న స్నేహమును బట్టి, అతనితో వెళ్ళుటకు అతడు బద్ధుడైయున్నాడు. అతడు వెళ్ళలేకపోయినట్లైతే, ఆ మనిషికి అతడు శత్రువుగా మారతాడు. ఆ మనిషి అంటాడు, “సరే, పలానా-పలానా ఇంటికి అతడు వెళ్ళాడు, ఆ చిన్న బిడ్డను స్వస్థపర్చాడు. అతడు చేశాడని నాకు తెలుసు. కానీ ఎన్నో సంవత్సరముల నుండి, నేను అతనికి స్నేహితుడనైయున్నాను, చూడండి, అయినను అతడు నా స్థలానికి రాలేదు.”

107 అయితే అతడు వెళ్ళకూడదని పరిశుద్ధాత్మ ద్వారా బలవంతము చేయబడినట్లైతే, అతడు క్రీస్తుతో జతకట్టబడినట్లైతే, అతడు వెళ్ళకుండుట మంచిది. అతని స్నేహితుని అతడు ప్రేమిస్తాడు, కానీ అతడు అక్కడకు వెళ్ళటానికి పరిశుద్ధాత్మ ద్వారా నడపబడటం మంచిది, కారణము ఎలాగైనా, అది ఏ మేలు చేయదు. ఎన్నోసార్లు దానిని నేను అనుభవించాను.

108 అయితే ఏమి చేయాలని ఆత్మ అతనికి చెపుతుందో, అతడు కనిపెట్టాడు. “ఆత్మ కొరకు కనిపెట్టండి” అని పౌలు అన్నాడు. ఒక రాత్రి అతడు నిలబడి బోధిస్తున్నాడు. అతడు బయటకు నడిచి వెళ్ళాడు, అక్కడ ఒక కుంటి మనిషిని చూశాడు. అకస్మాత్తుగా, ఆత్మ అతనితో మాట్లాడియున్నది, అతడన్నాడు, “నేను గ్రహించుచున్నాను---” ఎలా? ఆలాగునే ఆ ద్వీపములో వారు ఓడలో

బ్రద్దలు కాబోవుచున్నారని గ్రహించియున్నాడు. చూడండి? “నీవు స్వస్థపడే విశ్వాసమును కలిగియున్నావని నేను గ్రహించుచున్నాను. నీ పాదముల పై నిలబడు, యేసుక్రీస్తు నిన్ను బాగుచేసియున్నాడు.” చూడండి? అక్కడే నీవున్నావు-- -అతడు జతకట్టబడియున్నాడు. అక్కడ అతడు ఒక వారము రోజులు ఉజ్జీవ కూటములను కలిగియున్నాడు, కానీ ఏమియు జరుగలేదు, కాని ఇంకనూ పరిశుద్ధాత్ముడు ఏమి చెపుతాడో అని కనిపెట్టాడు. చూడండి? ఆ అభ్యర్ధనకు అతడు జతకట్టబడ్డాడు.

109 ఇప్పుడు, నీవంటావు, “బ్రెన్హాం సోదరుడా, నీవే ఈ సమయమంతా కనిపెడుతూ, ఆదివారము నీవు చెప్పిన దానిని తప్పు అని తీర్పు తీర్చుచున్నావు.”

110 అయితే, నీవు గుర్తుంచుకో, ఆ మార్గములో అక్కడ నాలో మాట్లాడినది పరిశుద్ధాత్ముడు, ఆయన అన్నాడు, “నేను మరలా నిన్ను రోగుల యొద్దకు పీడించబడుచున్న వారి యొద్దకు పంపుచున్నాను.” చూడండి? అది పరిశుద్ధాత్మకు విధేయతగా యుంటుంది. నిశ్చయముగా. దానిని చేయమని ఆయన నాకు చెప్పు వరకు నేను వెళ్ళలేదు. నేను యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడని పొందువరకు, నేను యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు కొరకు కనిపెట్టుచున్నాను. ఇప్పుడు అది భిన్నమైనది. చూడండి? అది భేదమును చేస్తుంది. అవును.

111 అతడు ప్రభువు యొక్క వాక్యము కొరకు కనిపెట్టియున్నాడు. దేవుని యొక్క ఆజ్ఞ ప్రకారము చేయుటకే, అతడు ఆత్మలో ఒత్తిడి చేయబడ్డాడు, అప్పుడు అతడు యేసుక్రీస్తుకు ఖైదీగా మారాడు. స్నేహితులారా, కేవలము మనము ఖైదీలుగా మారితే చాలు!

112 అది వేడిగాయున్నదని నాకు తెలుసు. మీరు కోరినట్లైతే మరి కొన్ని గుణశీలములను చెబుతాను. ఇక్కడ ఆరు లేక ఎనిమిది మందిని నేను వ్రాసుకొన్నాను. కానీ నేను ఒకటి గానీ లేక రెండు గానీ గుణశీలములను తీసుకొంటాను.

113 మనము మోషే యొక్క గుణశీలమును తీసుకొందాము. అతడు ఒక విమోచకుడిగా పుట్టాడు. అతడు ఒక విమోచకుడుగా పుట్టానని అతడు ఎరిగియుండెను.

114 నేను మోషే గురించి చెప్పటానికి ముందు, నేను ఈ ప్రకటన చేయాలనుకొనుచున్నాను, అదేమనగా, ఆయనను నిజముగా సేవించే ఏ మనిషినైనా, తనకు ఖైదీగా దేవుడు తీసుకొంటాడు. ఒక మనిషి అతడు కలిగియున్న ప్రతీ ఆశయమును, అతడు ఏమైయున్నాడో సమస్తమును, అతని జీవితమును, అతని ఆత్మను, శరీరమును, తన ఆశయములన్నిటినీ లోపరచి వాక్యమైయున్న దేవుని సేవించుటకు, సంపూర్ణముగా క్రీస్తుకు ఖైదీగా మారాలి.

115 నీ మంచి తీర్పునకు నీవు వ్యతిరేకముగా నడవవలసియున్నది. బహుశా, ఒక నిర్ణీతమైన సంస్థలో, నీవు ప్రకాశించునట్లు నిన్ను హెచ్చించి ఏదో గొప్ప దానిని నీకు ఇస్తారని నీవు తలంచవచ్చు. అయితే నీకై నీవు కనుగొనేది ఏమిటి? కొంచెము తరువాత, నీకై నీవు ఓడిపోయినట్లుగా కనుగొంటావు, చివరకు దేవుడు ఆయనకు ఖైదీగా మారుటకు ఇష్టపడు వ్యక్తిని పొందుతాడు.

116 దేవుడు ఖైదీల కొరకు ఎదురుచూస్తున్నాడు. ఆయన ఎల్లప్పుడు దానిని చేశాడు. నీవు దానిని లేఖనము గుండా వెదకవచ్చు. దేనికి వ్యతిరేకమైనను ఒక మనిషి క్రీస్తుకు ఖైదీగా యుండాలి. అందుచేత క్రీస్తుతో తప్ప, కనీసము నీ తండ్రి, నీ తల్లియైనా, నీ సోదరుడు, నీ సహోదరి, నీ భర్త, నీ భార్య, ఎవరైనా, నీవు దేనితోను సంబంధము కలిగియుండరాదు. నీవు క్రీస్తుతో మాత్రమే సంబంధము కలిగియుండాలి. ఆయనతో మాత్రమే, అప్పుడు దేవుడు నిన్ను, వాడుకొనగలడు. అప్పటి వరకు, నీవు దానిని చేయలేవు.

117 కొన్నిసార్లు బయటకు వెళ్ళినపుడు, ప్రజలతో కఠినముగా మాట్లాడతాను. చూడండి? నిన్ను స్వేచ్ఛగా కత్తిరించుటకు నేను ప్రయత్నము చేయుచున్నాను. నీవు తప్పక ప్రారంభించే స్థలమును కలిగియుండాలి. కొన్నిసార్లు జుట్టు కత్తిరించుకొనే స్త్రీలను, ఈ బట్టలు ధరించే వారిని, ఇంకా క్రైస్తవులమని చెప్పుకొనుచూ కొనసాగుచున్నవారిని నేను పిలుస్తున్నాను. "అది ఒక చిన్న సంగతి అని చెబుతాను." బాగుంది, నీవు తప్పక ఎక్కడో ప్రారంభించవలసియున్నది. కాబట్టి, తిన్నగా అక్కడే నీ అ, ఆ లతో ప్రారంభించు, చూడు? ఎలాగైనా, లోకము వలే కనబడు దానిని స్వేచ్ఛగా నరికివేయుము, మరియు క్రీస్తుకు ఒక ఖైదీగా మారుము. అప్పుడు ముందుకు కొనసాగుము, సమస్తమును స్వేచ్ఛగా నరికివేయుము, చివరగా చివరి వరుస స్వేచ్ఛగా కత్తిరించబడుతుంది. అప్పుడు, నీవు, ఒక ఖైదీవి, నీవు ఆయన పట్టులోనికి వచ్చావు, ఆయన నిన్ను తన పట్టులో యుంచుకొన్నాడు.

118 ఇప్పుడు మోషే, తాను ఒక విమోచకుడిగా పుట్టియున్నానని ఎరిగియుండెను. అతనికి అది తెలుసు. మోషే కలిగియున్న ఆశయాన్ని నీవు గమనించావా, ఆమె అతనికి పాలిచ్చి పెంచుచుండగా, అతని తల్లి అతనికి చెప్పియున్నదని ఎరిగియుండెను.

119 సందేహము లేదు, చిన్న బాలుడైన మోషే జన్మించినపుడు, అతని తల్లి చెప్పింది, "మోషే, నీకు తెలుసా, నీ తండ్రి అమ్రాము మరియు నేను ఎడతెగకుండా ప్రార్థించాము. విమోచకుడు వచ్చుటకు అది సమయమైయున్నదని, మేము వాక్యములో చూసి ఎరిగియున్నాము. మేము ప్రార్థించాము, 'ప్రభువైన దేవా, మేము ఆ విమోచకుని చూడాలనుకొనుచున్నాము.' ఒక రాత్రి, నీవు జన్మిస్తావని, నీవు విమోచకుడవు అవుతావని, ప్రభువు దర్శనములో మాతో చెప్పాడు. మేము రాజు యొక్క ఆజ్ఞకు భయపడలేదు. రాజు ఏమని చెప్పాడో మేము లెక్క చెయ్యలేదు. అప్పుడు, నీవు విమోచకుడుగా పుట్టావని మేము ఎరిగియున్నాము. ఇప్పుడు, మోషే, మేము నిన్ను సరియైన రీతిలో పెంచలేము."

120 ఇప్పుడు, గుర్తుంచుకోండి, వారు అక్కడ ఐగుప్తులో నాలుగు వందల సంవత్సరములున్నారు. చూడు?

121 "నీవు సరియైన దానిని, సరియైన విద్యను సరియైన తర్ఫీదును పొందాలని మేము కోరుకొనియున్నాము. కాబట్టి, నేను నిన్ను తీసుకొని ఒక జమ్ము పెట్టెలో యుంచి, నైలు నదిలో నిన్ను వదిలిపెట్టాము. ఎంత వింతగా ఉంది, ఆ ప్రవాహములు ఆ చిన్న జమ్ము పెట్టెను రెల్లు గుండా చొరబడుచు, తిన్నగా దూరముగాయున్న ఫరో రాజ భవనము యొద్దకు తెచ్చినవి, అక్కడే ఫరో కుమార్తె

యొక్క స్నానపు కొలనుయున్నది. నిన్ను పెంచుటకు ఆమెకు అప్పుడు ఒక స్త్రీ కావలసి వచ్చిందని నేను ఎరిగియుంటిని."

122 ఆ రోజులలో, నిజానికి, పిల్లలని పెంచుటకు ఈ పాల సీసాలు లేవు, కాబట్టి ఆమెకు ఒక పాలిచ్చే దాది కావలసియుండెను.

123 "మిరియామును నేను ఇక్కడికి పంపాను. ఆమె అక్కడ నిలబడి అన్నది, ఎక్కడ ఒక పాలిచ్చే దాదిని కనుగొనాలో నాకు తెలుసు అని, వచ్చి నన్ను తీసుకెళ్ళింది. తలుపులు అన్నీ మూసియున్నవి, మోషే, హనీ, నీకు ఇప్పుడు పదహారు సంవత్సరములు వచ్చినవి, నీవు ఫరో యొక్క కుమారుడివి కాబోవుచున్నావు. ఒకరోజున, నీవు విమోచకుడవై, ప్రజలను ఇక్కడ నుండి తీసుకొని వెళ్ళబోవుచున్నావు."

124 మోషే' యొక్క ఆశయము ఎదుగుట ఆరంభమైనది. "అమ్మా, నేను చదువుతాను, నేను చదవగలిగే సమస్తము చదువుతాను. నేను ఏమి చేస్తానో నీకు తెలుసా, ఒక మిలిటరీ మనిషిగా ఎలా ఉండాలో నేను చదువుతాను, అప్పుడు ఈ ప్రజలను ఇక్కడ నుండి బయటకు ఎలా తీసుకొని వెళ్ళాలో తెలుసుకొంటాను. నేను గొప్ప సైన్యాధిపతిగా, బిషప్ గా యుంటాను, కాబట్టి అది ఎలా జరిగించబడుతుందో నేను చూస్తాను. నేను వారిని బయటకు తీసుకొని వెళతాను. నేను వెళ్ళి నా పి.హెచ్.డి పట్టా, లేక ఎల్.ఎల్ పట్టా పొందుతాను. నేను దానిని చేస్తాను."

125 "ఫాదర్, చినిక్వ్యా" వలే, మీరు ఎన్నడైనా ఆయన పుస్తకములు చదివారా. మంచిది. "అతడు ప్రొటస్టెంటు వారందరినీ విడుదల చేయాలనుకొన్నాడు," మీకు తెలుసా, ఆయనే ఒక ప్రొటస్టెంట్ అయ్యాడు. కాబట్టి, ఈ గొప్ప యాజకుడు కొన్ని సంవత్సరముల క్రితము, "ఫాదర్ చినిక్వ్యా," మీరు తప్పక ఆయన పుస్తకము చదవాలి వారు ఆయనను "తండ్రి" అని పిలుస్తారు. అతడు సోదరుడు చినిక్వ్యా, అది అంతే, మనము ఎవరినీ "తండ్రీ," అని ఆ రీతిగా పిలువరాదు. అతడు బైబిలు చదువబోవుచున్నాడని మనము విన్నాము, ఆ ప్రకారము అతడు బయటకు వెళ్ళి, ప్రొటస్టెంటు మతమును తప్పు అని నిరూపించి, అందరినీ కాథలిక్ గా చేయాలనుకొన్నాడు. అతడు వెళ్ళి బైబిలు చదివినపుడు, పరిశుద్ధాత్ముడు ఆయన మీదకి వచ్చెను మరియు అతడు పరిశుద్ధాత్మను పొందెను, అప్పుడు అతడు వారిలో ఒకడాయెను.

126 కాబట్టి దీనిని మనము గమనించినపుడు, మోషే తన తర్ఫీదునంతా పొందాడు. కారణము అతడు ఎరిగియుండెను. అతడు ఎంతో చురుకైనవాడు, ఎంతో చదువుకున్నవాడు, ఎంతో తెలివిగలవాడు! చివరకు అక్కడ అతని వంటి వారెవరును లేరు, ఐగుప్తీయులకే అతడు విద్య నేర్పగలడు. చివరకు అతడు వారి మనస్తత్వ శాస్త్రజ్ఞులకే అతడు బోధించగలడు. సైన్యము యొక్క బలమనగా ఏమిటో వారి సైన్యాధిపతులకే అతడు బోధించగలడు. అతడు ఒక గొప్ప మనిషి. ప్రజలు మోషేకు భయపడ్డారు. కారణమేమనగా అతని గొప్పతనాన్నిబట్టి. ఓ, ఎలాటి వేదాంత పండితుడు! అయ్యో! బహుశా అతడు ఒక ఆర్చి బిషప్ లేక పోపుయై యున్నాడు. అతడు ఒక గొప్ప వ్యక్తి. ఒక బలవంతుడు. దీనిని చేయుటకు అతడు జన్మించియున్నాడని అతడు ఎరిగియుండెను, గొప్ప ఆశయముతో, దానిని చేయుటకు అతడు తర్ఫీదు పొందెను.

127 సరిగ్గా ఈ రోజు యున్నట్లుగా, ఈ పాఠశాలలో తర్ఫీదు పొందేవారిని గూర్చి నేను చెప్పుటలేదు. అది నేను చెప్పను...ఇప్పుడు, ఈ పశ్చిమాన వారు యున్నట్లుగా, వారు అక్కడ నూట యాభై మిలియన్ డాలర్ల వేదాంత పాఠశాలను నిర్మించబోవుచున్నారు. చూడండి, పెంతెకొస్తువారు, నూట యాభై మిలియన్ డాలర్ల వేదాంత పాఠశాల. నాకైతే అది సువార్త పొలములోయున్న మిషనరీలకు వెళ్ళాలి. చూడండి? చూడండి? కానీ, ఏమైనను, వాళ్ళు అక్కడ నుండి బయటకు వచ్చినపుడు ఏమి చేస్తున్నారు? వారు ఏమైయున్నారు? ఒక ఎలుకల గుంపు. ఖచ్చితముగా ఆ రీతిగానే వారు ఆ పాఠశాలల నుండి బయటకు వస్తున్నారు. అది ఎల్లప్పుడు వారినే కలిగియున్నది, వారు అదే వంశావళియైయున్నారు. చూడండి?

128 ఇప్పుడు మనము కనుగొన్నదేమనగా, మోషే తన తర్ఫీదు అంతటితో, ఈ రోజువలె, తర్ఫీదుతో, గొప్ప పెద్ద ఆశయాలతో బిషప్పులను చేస్తున్నారు, మనము ఏమి చేస్తున్నాము? మన ఆశయాలు కూడా సరిగ్గా, మోషేవై యున్నట్లుగా యున్నవి. చూడండి?

129 దేవుడు, ఒక మనిషిని తన చేతులలోనికి తీసుకొనక ముందు, అతని ఆశయాన్ని చించివేయవలసియున్నది. అతని తర్ఫీదునంతా చించివేయవలసియున్నది.

130 అతడు బయటకు వెళ్ళి, విమోచించాడు. ఒక ఐగుప్తీయుని అతడు చంపాడు; అతడు ఆ పని చేసినపుడు, అతడు పొరపాటులో యున్నాడని ఎరిగియున్నాడు. అతడు దానిని చేయకూడదు. అది ఆ విధానముయై యుండలేదు. దేవుడు అతనిని ఒక ఎడారిలోనికి, ఒక అరణ్యమునకు తీసుకొని వెళ్ళవలసియుండెను.

131 నీవు గమనించావా, వింతగా యున్నది, దేవుడు ఎలా ఈ వ్యక్తులకు వర్తమానమును కలిగియున్నాడో, ఆయన వారిని ఎడారిలోనికి తీసుకొనివెళ్ళాడు.

132 పౌలును తర్ఫీదు చేయుటకు, అతని యొక్క గొప్ప దర్శనము ఏమైయున్నదో చెప్పుటకు, అతనిని ఎడారిలోనికి తీసుకొని వెళ్ళెను. "ఒక ప్రత్యేకమైన ఎడారిలోనికి వెళ్ళాడు." ఏమి చేయాలో అతనికి పూర్తిగా తెలియచేయబడువరకు, అక్కడ అతడు నిలిచియుండెను.

133 మోషే కాలములో, ఆయన అతనిని బయట ఎడారిలోనికి తీసుకొనివెళ్ళాడు. అతనిని నలభై సంవత్సరములు బయట ఉంచి, అతని వేదాంతమును, అతని ఆశయాన్ని చించివేసెను. ఓ, ఎలాటి సమయము, అతడు వెనుకకు చూసి, తన అపజయమును చూడగలడు. ఈ రాత్రి, మన ఆశయాన్ని మనము చూస్తున్నపుడు, ఎలా మనము తప్పక దానిని చేయవలసియున్నదో.

134 స్వస్థతా ప్రచారము వైపు చూడండి, దేవుడు రోగులకు కొన్ని సంవత్సరముల క్రితము స్వస్థతను పునరుద్ధరించియున్నాడేమో చూడండి.

135 ప్రతీ ఒక్కరూ, ప్రతీ సంస్థ, అది వారి సంస్థలోనికి రాని కారణమున, వారు వారి కొరకు ఒక స్వస్థపర్చేవాడిని తెచ్చుకొనవలసియుండెను. మనము ఏమి చేశాము? ఒక్క క్షణము దాని వైపు చూద్దాము. మోషే చేసిన అదే కార్యాన్ని మనమును చేశాము. మనము బయటకు వెళ్ళి, ఎంతో కఠినముగా ఒక అద్భుతమును ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించాము. "ఒక రోగము నాకు వాసన వస్తుంది. నా చేతులలో రక్తము ఉన్నది," నేను ఒక అద్భుతమును ఉత్పత్తి చేస్తాను. చూడండి? మనము

ఏమి కలిగియున్నాము? ఆ మనుష్యులలో కొందరు, ఎలాటి కఠినమైన ఒత్తిడి లోనికి వెళ్ళియున్నారనగా, వారు బ్రద్దలైపోయి, రోజువారీ త్రాగుబోతులుగా, నరముల బలహీనతగలవారుగా, వారి మనసులు మారిపోయినవి. పెంతెకొస్తు యొక్క ఉద్దేశ క్రమము నుండి, వారు వెనుకకు తిరిగిపోయి, మరలా తిరిగి సంస్థలను తదితరములైనవాటిని చేస్తున్నారు. చూడండి?

136 మనము ఏమి చేసియున్నాము? ఒక ఐగుప్తీయుని చంపాము. అది నిజము. మనము ప్రయత్నించాము, మనము ఆయాస పడ్డాము. దానికి మనము వెల చెల్లించాము. మనము శ్రమించాము, రాత్రంతా ప్రార్థనలు చేశాము, చివరకు మనకు దేవుని స్వరము లేదు. ఏదో ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించిన వారమై, ఏదో చారులో కలిసిపోయి, వీటన్నిటినీ చేసి, సంపూర్ణముగా ఓడిపోయినట్లు కనుగొన్నాము. తిన్నగా, మనము తిరిగి ఎడారిలోకి వెళ్ళవలసియున్నది. అవునండి. బ్రద్దలైపోవటం, పెనుగులాటలు, ఎందుకు మనము వాటిని వదులుకోగూడదు? దానినే మనము తప్పక చేయవలసియున్నది, చూడండి, వెనుకకు వెళ్ళి వదులుకోవటం. ఎందుచేత, వాళ్ళు చేసిన దానినే మోషే చేసిన దానినే మనమును చేశాము. అది ఏ మేలు చేయదు. నలభై సంవత్సరముల తరువాత, అతడు తన్ను తాను దేవుని వాక్యమునకు ఒక ఖైదీగా కనుగొన్నాడు. మనము ఏమి చేయటానికి ప్రయత్నిస్తున్నాము?

137 ఈ గొప్ప దీవెన, బయటకు వచ్చినపుడు, దేవుడు మనకు చెప్పిన ఈ గొప్ప కార్యములన్నియూ ప్రత్యక్షపర్చబడినపుడు; మనము తప్పక ఎలా తిరిగి జన్మించవలసియున్నదో; మనము ఎలా తప్పక పరిశుద్ధాత్మను పొందవలసియున్నదో; యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము; ఈ కార్యములన్నీ.

138 నీవు చూడు, ప్రజలు దేవుని వాక్యముతో నిలిచియుండుటకు బదులుగా దానితో జీను కట్టుటకు బదులుగా, వాళ్ళు ఏం చేస్తారు? వారి సొంత సంఘశాఖా సిద్ధాంతముతో ప్రారంభిస్తారు, అది ఇదివరకే తప్పిపోయింది, అది సత్యము వలే కనబడు దానిని ఉత్పత్తి చేసినట్లుగా ప్రయత్నముయైయున్నది.

139 నేను ఇక్కడే దీనిని కత్తిరించివేయుట మంచిది. చూడండి? నిశ్చయముగా నా భావము ఏమిటో తెలుసుకొనుటకు మీరు తగినంత తెలివిగాయున్నారు. చూడండి? కాని, ఎందుచేత? అది ఏమి చేసిందో, దానిని ఆలోచించండి.

140 ఈ రాత్రి మనము ఏమి కలిగియున్నాము? సంపూర్ణముగా సంస్థాగతమైన ప్రజలతోయున్న దేశము. ఎవరు లేఖనమును వ్యతిరేకిస్తున్నారు, “అది మానసిక వివేచన అని,” ఎవరు పరిశుద్ధాత్మ జీవమును పిలుస్తున్నారు, అలాటి వారిని వారి ఆలయములోనికి రానిచ్చుటకు నిరాకరిస్తున్నారు. ఒక్క మాటను, నీవు సర్పసంతానమును గూర్చి చెప్పుటకు వారు అవకాశమివ్వరు. ఆలాగునే నిత్య భద్రత, పరిశుద్ధాత్ముడు అది వాక్యమైయున్నదని బయలుపర్చిన విషయములు నేను సవాలు వెంబడి సవాలు చేసి, వచ్చి అది తప్పు అని నిరూపించమని చెప్పాను.

141 వారు ఏమి కలిగియున్నారు? లూథర్ కలిగియున్నదే, మిగిలిన వారందరూ కలిగియున్నదే, ఒక ఐగుప్తీయుని చంపారు. అది ఏమైయున్నది? బహుశా వారు, ఎవరో ఒకరిని దొంగిలించుటను మాన్పించి, తన భార్యకు నమ్మకముగా

యుండునట్లు చేశారు. అయితే దానినుండి మీరు ఎవరిని తయారు చేశారు? ఒక సంఘ సభ్యుడ్ని. "వచ్చి మా గుంపులో చేరండి," చూడండి?

142 నలభై సంవత్సరముల తర్ఫీదులో అతని విజయమును గూర్చి ఒక క్రుళ్ళిపోయిన కంపుకొట్టుచున్న ఒక మృతమైన మనిషి వైపు అతని వ్రేళ్ళు చూపుతున్నాడు; ఒక క్రుళ్ళిపోయిన ఐగుప్తీయుడు, అక్కడ చనిపోయి దుర్వాసన కొడుతున్నాడు.

143 అది ఈ రాత్రి ఆ రీతిగానే యున్నది. మనము ఒకేదానికి వ్రేలుపెట్టి చూపేదేమనగా, క్రుళ్ళిపోయిన సంఘ సభ్యుల గుండా ఈ దేశమంతటా ఈ ఉజ్జీవము దాటివెళ్ళియున్నది (అలా పిలవబడుతున్న), ఐగుప్తు రాత్రి గురించి ఆ ఆఫ్రికాలోని తెగవారికి ఎలా తెలియదో, ఆలాగునే వీళ్ళకు దేవుని గురించి ఎక్కువ తెలియదు. నిజము. నేను దేవుని యొక్క వాక్యము గురించి వారికి చెప్పినప్పుడు, "నేను దానిని నమ్మను," అని వాళ్ళంటారు. "నీవు ఏమి చెపుతున్నావో నేను లెక్క చెయ్యను, నేను దానిని నమ్మను," అని అంటారు. చూడండి? చూడండి? ఈ ఒత్తిడులన్నీ ఈ పోరాటములన్నీ మరియు మనము కలిగియున్నవాటన్నిటిని బట్టి మనము వాటివైపు వెనుకకు చూసినపుడు, అది ఒక భయంకరమైన విషయము.

144 బహుశా, ఒక పెద్ద పాఠశాల వైపు మనము వ్రేలి చూపవచ్చు, ఒక సంస్థ వైపు వ్రేలి చూపవచ్చు, కాని అది చనిపోయింది. అది దుర్వాసన కొట్టుచున్నది, అది మనము బయటకు లాగిన మొదటి విషయమువలేయున్నది, "కడగబడిన పంది మరలా బురదలోనికి వెళ్ళినట్లు, కుక్క తన వాంతికి తిరిగినట్లు వలే యున్నది," మనము వెనుకకు తిరిగినపుడు, ఒక చనిపోయిన ఐగుప్తీయుడు.

145 సందేహము లేదు కాని, ఎవరో ఇలా అన్నారు, "మోషే, బాగుంది, ఇంకెంత మాత్రము ప్రజల పట్ల నీకు జాలి లేదా? నీవు దానిని చేయటానికి పిలవబడ్డావు." ఎవరో మోషేను ఎరిగినవారు, దానికొరకు అతడు పిలువబడ్డాడని ఎరిగియుండెను. "ప్రజల పట్ల, ఆ జాలిని నీవు పోగొట్టుకొన్నావా?"

"లేదండి."

146 "బాగుంది, నీవు ఎందుకు బయట దీనిని చేస్తున్నావు? ఎందుకు ఇక్కడ నీవు దీనిని ప్రయత్నించుచున్నావు? మిగిలిన వారందరితో పాటు నీవు ఎందుకు వెళ్ళకూడదు?"

147 మోషే, మండే పొద యొద్ద ఒక అనుభవమును కలిగియుండువరకు, బయట చించివేయబడువరకు అతడు బయటయున్నాడు, అది వాక్యమును ప్రకటించినది. "నేను అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడను, నేను నా వాగ్దానమును జ్ఞాపకము చేసుకొన్నాను. నేను వారిని విడిపించుటకు దిగివచ్చియున్నాను. దానిని చేయుటకు నిన్ను పంపుచున్నాను." అది అంతే.

148 అతడు వాక్యమును చూశాడు, ప్రజల యొక్క ఆశయము లేక ప్రజల యొక్క ఆశలు కాదు. అప్పుడు అతడు ఏమయ్యాడు? ఇక ఎంత మాత్రము ఐగుప్తీయులను ఎదుర్కొనుట అతనికి ఇష్టము లేదు. దీనిని ఎంతమాత్రము ఎదుర్కొనుట అతనికి ఇష్టము లేదు. కానీ అతడు ఒక ఖైదీగా మారాడు. ఆమేన్. నలభై సంవత్సరములు పారిపోయాడు, చించివేయబడ్డాడు, తరువాత అప్పుడు అతడు మండే పొదనొద్ద, ఒక ఖైదీగా మారాడు, శక్తిమంతుడైన మోషే తన

బలమంతటితో. మాటలో, క్రియలో, ఐగుప్తులో మోషే ఒక బలమైన మనిషి అని బైబిలు చెప్పబడింది.

149 అయితే ఆ బలమైన వేదాంత పండితుడుని మండే పొదనొద్ద గమనించండి. అతడు కేవలము అతని అసమర్ధతను ఒప్పుకొన్నాడు. అతడు దేవుని యొక్క నిజమైన ఉద్దేశమును చూసినపుడు, దానిని చేయుటకు అతడు అసమర్ధుడని ఒప్పుకొన్నాడు. అయినను అతడు వారి శ్రేష్ఠమైన పాఠశాలలో తర్ఫీదు పొంది, వేదాంత విద్య అతనికి ఇవ్వగలిగినదంతటితో, అతడు తర్ఫీదు పొందాడు. కానీ, ఇంకనూ, ఆ అగ్నిస్తంభము పొదలో వ్రేలాడుచున్నప్పుడు, అతడు ఏమి చేయగలడు? అతడన్నాడు, "నేను కనీసము మాటలాడలేను. ప్రభువా, వెళ్ళుటకు నేను ఎవడను?" చూడండి?

150 "నీ చెప్పులు విడువుము, మోషే. నేను నీతో మాట్లాడగోరుచున్నాను. నిన్ను నీవు, చెప్పులను చించివేయుము. నీవు నేల మీద మరలా సమముగాయున్నావు. నేను నీతో మాట్లాడగోరుచున్నాను."

151 కనీసము మాట్లాడలేకపోయాడు. చివరగా ఎన్నుకొనబడిన ఒక ఖైదీ, ఒక ఎన్నుకొనబడిన ప్రవక్త, పౌలు ఎన్నుకొనబడియున్నట్లుగా, మోషే ఎన్నుకొనబడియున్నాడు, విమోచకుడు. అప్పుడు, చివరగా, ఆయన ఎన్నుకొన్న ఏలిక, ఆయనకు ఒక ఖైదీ అయ్యాడు. ఓ, హల్లేలూయ! అతడు, దేవుని యొక్క వాక్యము కదిలించినట్లుగానే కదలగలడు. "నన్ను పంపినది ఎవరు అని చెప్పాలి?"

"నేను."

"నేను ఎలా చేయగలను?"

"నేను నీకు తోడుగా యుంటాను."

152 "అవును, ప్రభువా, సరిగ్గా నీవు చెప్పినట్లుగానే. నేను ఇక్కడ యున్నాను." ఓ, అయ్యో! అదే, అతడు ఒక ఖైదీ.

153 అతని శ్రేష్ఠమైన ఆలోచనకు వ్యతిరేకముగా అతడు వెళతాడు. ఒక సైన్యమును నడిపించుటకు అతడు తర్ఫీదు చేయబడ్డాడు. "కత్తులు! ముఖమునకు ఎత్తాలి!" "రథములన్నియూ క్రమముగా వెళ్ళుటకు తర్ఫీదు పొందినవి! ఈటెలు ముందుకెళ్ళాలి! దాడి చెయ్యండి!" ఆ ప్రకారమే అతడు దానిని స్వాధీనపరచుకోబోవుచున్నాడు. అది అతని తర్ఫీదు.

కానీ అతడన్నాడు, "నేను దేనిని వాడబోవుచున్నాను."

ఆయనన్నాడు, "నీ చేతిలో ఏమి యున్నది?"

154 "ఒక కర్ర." కొన్నిసార్లు దేవుడు చేసే కార్యములు మానవ మనస్సుకు వింతగా యుంటాయి. చూడండి? అతని చేతిలో ఒక కర్రయున్నది. మీసాలు వ్రేలాడుచున్నవి. ఎనభై సంవత్సరముల వయస్సు. అతని భార్య కంచర గాడిద మీద కూర్చొన్నది. ఆమె తొడపై పిల్లవాడు కూర్చున్నాడు. చిన్న, పాత బలములేని చేతులు క్రిందికి వ్రేలాడుచున్నవి; ఒక కర్ర. అతని తల పైకి లేచియున్నది, కారణము అతడు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు కలిగియున్నాడు. ఎందుచేత? ఆఖరుగా అతడు లంగరు వేయబడ్డాడు.

155 అతడు ఒక ఖైదీ. "వాక్యము కదిలించినపుడు మాత్రమే నేను కదులుతాను. వాక్యము ఎక్కడ మాట్లాడుతుందో అక్కడే నేను మాట్లాడుతాను."

"నీవు ఎక్కడకు వెళ్ళుచున్నావు?"

156 "నాకు ఒక పనియున్నది: ఫరో ముందు నిలబడి, ఈ కర్ర ద్వారా అతనికి చూపించు, దేవుడు నన్ను పంపాడని." ఆమేన్.

"తరువాత నీవు ఏమి చేయబోవుచున్నావు?"

"నేను దీనిని చేసిన తరువాత, తరువాత దానిని ఆయన సిద్ధము చేస్తాడు."

157 అక్కడే నీవు ఉన్నావు. మొదటి అడుగు, ఈ రాత్రి, నీవు చేయవలసిన ఒకే పని యున్నది: లోబడు, ఒక ఖైదీగా మారు. నిన్ను గూర్చి మరి దేనిని గూర్చి ఆలోచించవద్దు. ఒక ఖైదీగా మారుము.

158 మోషే ఒక ఖైదీగా మారాడు, కనీసము అతడు మాట్లాడలేనని ఒప్పుకున్నాడు. చివరగా, ఆయన చేతిలోనికి దేవుడు తీసుకొన్నప్పుడు, అక్కడ దేవుడు అతనిని కదిలించిన చోటుకే అతడు కదలగలడు. ఎక్కడికి, ఆయన వాక్యమును అతనికి చెప్పాడు. అది వాక్యమైయున్నదని అతడు ఎరిగియుండెను, అప్పుడు అతడు తన్ను తాను వాక్యమునకు అప్పగించుకొనెను. పరిశుద్ధాత్మ, దేవుడు, అక్కడ దేవుని చిత్తమునకు మోషేను జీను కట్టెను.

159 దానినే దేవుడు పౌలుకు చేశాడు. అది నిజము? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది.—ఎడి.] ఆయన పౌలుకు జీనుకట్టెను. చిన్న వంకర ముక్కు, అపహాస్యము చేసే యూదుడు, ఓ, అతని మీద అంతా పి.హెచ్.డి., ఎల్.ఎల్.డి తో వ్రాసియున్నది. ఆయనన్నాడు, "వాక్యము నిమిత్తము శ్రమను పొందబోవుచున్నాడని అతనికి చూపించెను." చూడండి?

160 తరువాత పౌలు, అక్కడ కూర్చొని దేవుని యొక్క వాక్యమును చూస్తూ, అది యేసుయై యున్నాడని, తన చేతులను ఎత్తి, ఆయనతో జీను కట్టబడ్డాడు. దేవుని యొక్క ప్రేమ, వాక్యమునకు అతనిని జీను కట్టింది. "అతడు అన్యజనుల ముందు నా నామమును భరించబోవుచున్నాడు." అక్కడికే అతడు వెళ్ళాడు.

161 "మోషే, నేను నీ పితరుల దేవుడను. నేను అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడను. నేను వారికి చేసిన వాగ్దానము గుర్తున్నది, మరియు వాగ్దాన సమయము సమీపమైయున్నది. నేను నా ప్రజల యొక్క ఇబ్బందులను చూశాను. నేను నా వాగ్దానమును జ్ఞాపకము చేసుకొన్నాను. నేను నిన్ను జీను కట్టటానికి దిగివచ్చాను. నా ప్రజలను అక్కడకు వెళ్ళి విడిపించటానికి, శక్తితో నీకు జీను కట్టాను. ఒక సాక్ష్యముగా, ఆ కర్రను నీ చేతిలోనికి తీసుకో, 'కారణము దాని ద్వారా ఒక అద్భుతము జరుగుటను నీవు చూశావు." సరిగ్గా, దావీదు వడిసెల దెబ్బతో. చూడండి?

162 తన్ను తాను జీను కట్టుకొని, అక్కడకు వెళ్లాడు. చివరగా, దేవుడు తనకు లోబడిన ఒక మనిషిని కలిగియున్నాడు, ఆయనకు జీను కట్టబడ్డాడు, దేవుని వాక్యము అతనిని కదిలించే వరకు అతడు కదలడు. ఈ రోజున ప్రజలు దానిని చేయగలిగినట్లైతే, సరిగ్గా! అప్పుడు అతడు ఆయన ఖైదీ అయ్యాడు, ఒక ప్రేమ ఖైదీ,

ప్రేమ బంధముతో దేవునితో విజ్ఞోడుగా మారాడు, దేవుని పట్ల ప్రేమ బంధముతో పౌలు విజ్ఞోడుగా మారినట్లుగా.

163 సరిగ్గా పౌలు వలే, వారిద్దరూ ఒకే మాదిరిగా తర్ఫీదు పొందారు. ఇశ్రాయేలు ప్రజలను సైనిక బలము ద్వారా విమోచించుటకు మోషే తర్ఫీదు పొందెను. రోమీయుల చేతులలో నుండి వారిని బయటకు తీసి, స్వతంత్రులుగా చేయుటకు, ఆ దినమున ప్రపంచములో యున్న అతని గొప్ప సంఘ సమాఖ్య శక్తి ద్వారా అతడు తర్ఫీదు పొందాడు. గమలీయేలు క్రింద పైకి వచ్చిన గొప్ప తర్ఫీదునిచ్చు పాఠశాలలు.

164 వారిద్దరూ ఎడారికి వెళ్ళారు. భిన్నమైన మనుషులుగా తిరిగివచ్చారు. వారిద్దరూ అగ్నిస్తంభమును చూశారు. వారిద్దరూ ప్రవక్తలైయున్నారు. అది నిజము? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది.—ఎడి.] వారిద్దరూ ప్రవక్తలు. వారిద్దరూ అగ్నిస్తంభముతో మాట్లాడారు, అది ఖచ్చితముగా సత్యము. విమోచన కొరకు వస్తున్నారు. ఒక ఎడారికి వెళ్ళి, వాళ్ళు అక్కడయున్నారు. వారి గృహములను విడిచి, దానిని కనుగొనుటకు, వారి ప్రజలను సమస్తమును విడిచిపెట్టారు. చూడండి?

165 వారు ఒక విధముగా తర్ఫీదు పొందారు, దేవుడు వారిని మరొకరీతిగా మార్చాడు. వారు ఒక సంపూర్ణమైన ఖైదీగా మారారు, వారు కోరిన విధానములో పని చేయుటకు కాదు, కానీ దేవుడు వారిని పనిచేయమని కోరిన విధానములో పనిచేయుటకు ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు.

166 వీటిని చేయుటకు మనకు ఇంకా పది నిమిషముల సమయము ఉన్నదా? [నెవిల్ సోదరుడు "ఆమేన్," అని చెప్పుచున్నాడు.—ఎడి.]

167 నేను చాలా త్వరగా మరొక గుణశీలము లోనికి వెళతాను. ఒకరిని నా ముందు చూస్తాను. అతని పేరు యోసేపు అతడు ఒక ఎన్నుకొనబడిన కుమారుడు. యేసుక్రీస్తుకు అతడు ఒక పరిపూర్ణమైన మాదిరియైయున్నాడు. అతడు ఒక ప్రవక్తగా పుట్టాడు. అతడు ఒక ప్రవక్త కూడా. చూడండి? ఇప్పుడు అతడు దర్శనమును చూడగలడు. అతడు ఇంకనూ చిన్న బాలుడుగా యున్నప్పుడే, అతడు ఒక సింహాసనము మీద కూర్చొండుటను చూశాడు మరియు అతని సోదరులు అతనికి నమస్కారము చేస్తున్నారు. కాని గమనించండి. అతడు ఒక గొప్ప వ్యక్తిగా భావించాడు. చూడండి? వారందరూ...

168 దేవుడు అతనికి ఏమి చేయవలసి వచ్చింది? మిగిలిన వారందరికీ చేసినట్లుగానే అతనికిని చేశాడు. కారణము, మోషే ఒక విమోచకుడైయున్నాడు, పౌలు ఒక విమోచకుడైయున్నాడు మరియు ఇప్పుడు యోసేపు ఒక విమోచకుడైయున్నాడు. అతడు తన ప్రజలను కరువు నుండి రక్షించాడు.

169 దేవుడు అతనికి ఏమి చేయవలసి వచ్చింది? అతనిని జైలులో ఉంచాడు, తిన్నగా ఎదురు జైలులో యుంచాడు. అవునండి. గుర్తుంచుకోండి, అతడు తన సహోదరుల చేత, ఒక ఐగుప్తీయునికి అమ్మివేయబడ్డాడు. వారు అతనిని పోతీఫరుకు అమ్మివేశారు. పోతీఫరు అతనికి కొంచెము స్వేచ్ఛ ఇచ్చాడు, మొదటి విషయము నీకు తెలుసా, అది అతని నుండి తీసివేయబడింది. అక్కడ అతడు

ఏడుస్తూ, ఏడుస్తూ జైలులో కూర్చున్నాడు. దేవుడు అతనిని చించివేయవలసి యుండెను.

170 ఇప్పుడు గమనించండి, కాని, ఎల్లవేళలా, అతడు జైలులో, అతని దర్శనము చెప్పిన ప్రకారము అతడు సింహాసనము మీద కూర్చొండబోవుచున్నాడని, అతని సోదరులు అతనికి నమస్కారము చేయబోవుచున్నారని అతడు గుర్తుంచుకొనగలడు, కారణము అతని వరము దేవుని యొద్ద నుండి వచ్చియున్నదని అతడు ఎరిగియుండెను మరియు అది నెరవేరవలసి యుండెనని అతడు ఎరిగియుండెను.

171 దేవుని యొక్క వాక్య ప్రకారము, ఈ చివరి దినములలో దేవుడు ఒక సంఘమును కలిగియుండబోవుచున్నాడని, ఆయన ఒక ప్రజను కలిగియుండబోవుచున్నాడని, మనము మనస్సులో యుంచుకొనగలిగినట్లైతే మంచిది. వాగ్దానము చేయబడిన ఈ విషయములన్నీ, ఆయన చేయబోవుచున్నాడు. మనము జీవించుచున్న సమయములో, ఆయన వాటిని చేస్తానని చెప్పాడు. మనము ఇక్కడయున్నాము. ఆయనతో బంధించబడి, ఆయనకు నిజముగా ఖైదీలుగా మనలను చేయుటకు ఇప్పుడు ప్రయత్నము చేయుచున్నాడు.

172 మీరు పాడే ఆ పాత పాట, నీవు విన్నావా, "అప్పుడు నేను దేవునితో మూయబడ్డాను"? నేను దేవునితో మూయబడుటకు ఇష్టపడుచున్నాను. అక్కడే నేను దీనిని గూర్చి తలంచియున్నాను. నీవు దేవునితో మూయబడినవాడవై, ఇంక ఏమియూ లేదు, కదలమని దేవుడు చెప్పినప్పుడు మాత్రమే నీవు కదులుతావు. దేవుడు ఏది చేయమని చెపితే,నీవు దానిని మాత్రమే చేస్తావు, చూడు, అప్పుడు నీవు దేవునితో మూయబడియున్నావు.

173 ఇప్పుడు గుర్తుంచుకోండి, అతడు ఆలోచించుచుండెను. అతడు తనకై తానుగా, ఒక సంపూర్ణముగా విఫలమైనవాడుగా కూడా యున్నాడు. అతడు ఎరిగియున్నదంతా, అతనికి అర్థమైనదంతా, సమస్తముతో అతడు సంపూర్ణముగా విఫలమైనవాడుగా మారతాడు, అది పనిచేయలేదు. అతడు ఎలాటి పరిస్థితిలో యుంచబడియున్నాడనగా, అక్కడ అతని మాటలు ఎవరూ వినరు. అతడు ఒక ఖైదీ. చూడండి? అతడు ఒక పరిస్థితిలో యుంచబడియున్నాడు, అనగా అవిశ్వాసులు కూడా అతని మాటను వినరు. నా భావమును నీవు చూడగలవా? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది.—ఎడి.] అతని పరిచర్య ఏ ప్రభావము లేనిదయ్యింది. ప్రజలు వారి తలను త్రిప్పారు. జైలులో అతని మాటను ఎవరునూ లెక్క చెయ్యలేదు. అతని పరిచర్య ఏ మంచి చేస్తుంది? అతడు నిలబడి జైలు వైపు తిరిగి జైలు ఇనుప కడ్డీలకు బోధించాలి, వాళ్ళు వీధిగుండా క్రిందికి నడుస్తున్నారు. చూడండి? కానీ అతడు ఒక ఖైదీగా మారాడు. ఆ చక్రము సరిగా తిరుగు వరకూ, దేవుడు అతనిని ఒక ఖైదీగా యుంచాడు. అతనన్నాడు, "ఇక్కడ నా మనిషియున్నాడు." మహిమ! సంపూర్ణముగా విఫలమైనవాడు!

174 చివరగా, దేవుడు అతని జైలులోనికి వచ్చాడు. పౌలు వలే, మిగిలిన వారందరి వలే, ఆయన అతని దగ్గరకు వచ్చాడు. అతనిని అక్కడ నుండి బయటకు తీయుటకు అతడు కలిగియున్న వరమును ఆయన వాడుకొన్నాడు. అది నిజము

అతనిని జైలు నుండి ఆయన బయటకు తెచ్చాడు. ఆయన ఏమి చేశాడు? అతనిని జైలు నుండి బయటకు తెచ్చిన వెంటనే, అతని ప్రక్కన కూర్చొనటానికి, రాజు ద్వారా, అతనికి రాజు ద్వారా అధికారము ఇవ్వబడింది; జైలు గృహము నుండి ఆయన అతనిని బయటకు తెచ్చి, అతనికి అధికారము నిచ్చెను; చివరకు అతడు ఏమి చెప్పితే, అది నెరవేరవలసియుండెను. ఆమేన్.

175 అతడు ఒక ఉద్దేశము కొరకు జన్మించియున్నాడని, జైలులో, అతడు ఎడతెగక జ్ఞాపకము చేసుకొన్నాడు. అతడు రాజు ప్రక్కన కూర్చొనబోవుచున్నాడు. మిగిలిన వారందరూ అతనికి మోకరించుచున్నారు. అతని దర్శనము ఆ రీతిగా చెప్పియున్నది. ఆమేన్. అయితే అతని దర్శనము సంపూర్ణముగా నెరవేర్చబడుటకు ముందు, అతడు ఒక ఖైదీగా మారవలసి యుండెను. ఆమేన్. అతడు ఒక అధిపతిగా మారాడు. అతడు తన జైలు గది నుండి బయటకు వచ్చినపుడు, అతడు దేవుని యొక్క వాక్యమునకు ఖైదీగా మారెను, అదేమనగా, దేవుడు అతని ద్వారా కదిలినపుడు, దేవుడు అతని నోటిలో యుంచినది మాత్రమే అతడు చెప్పగలిగెను.

176 గమనించండి, మోషే తన సొంత ఇష్టప్రకారము ఫరో యొక్క అధిపతులను బంధించుటకు అతడు శక్తిని కలిగియుండెను. "'కదులుము,' అని నీవు ఈ కొండతో మాట్లాడినయెడల." ఫరో అధిపతులను బంధించుటకు అతడు శక్తి కలిగియుండెను. వారు పెద్దలైయున్నా లేక రాష్ట్రీయ ప్రతినిధులైనా, వారు ఏమైయున్నప్పటికీ. అతడన్నాడు, "నేను నిన్ను బంధిస్తున్నాను," వారు బంధించబడ్డారు. అది అంతేయైయున్నది. తన సొంత ఇష్ట ప్రకారము, తన సొంత మాట చొప్పున అతడు చేయగలడు. ఆమేన్. దేవునికి మహిమ!

ఓ, నాకు సరిగ్గా మూడు నిమిషాలున్నాయి, కాబట్టి నా మాటను పాటిస్తాను.

177 అతడు దేవునికి ఒక ఖైదీగా మారాడని మనము కనుగొంటాము, ఒక ఖైదీ నుండి ప్రపంచమునకు. పౌలు, అదే మార్గములో, మోషే అదే మార్గములో, తన సొంత ఆలోచనలకు ఒక ఖైదీ, దేవునికి ఒక ఖైదీగా ఉన్నాడు. అతడు బయటకు వచ్చినపుడు, అతడు దేవుని యొక్క శక్తిని కలిగియుండెను. అతడు పౌలుగా మారినపుడు మోషే యొక్క సొంత ఆలోచనను అతడు లోపర్చియున్నాడు, అతడు చించివేయబడియున్నాడు, అతడు క్రీస్తు వాక్యమునకు ఖైదీగా మారాడు.

నీవంటావు, "క్రీస్తు?"

178 "ఐగుప్తు యొక్క గొప్ప సంపదల కంటే, క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యముగా ఎంచుకొన్నాడు." కాబట్టి అతడు క్రీస్తుకు ఖైదీగా యున్నాడు, సరిగ్గా పౌలు వలే.

179 గుర్తుంచుకోండి, ఆ ముగ్గురూ ప్రవక్తలే. చూడండి? దేవుని చిత్తమునకు, దేవుని యొక్క మార్గములకు, ఒక ఖైదీగా మారుటకు, వారి సొంత ఆలోచన చించివేయబడింది.

180 మనకు గుర్తున్నది, తన సొంత మాటతో బంధించుటకు అతనికి శక్తియున్నది. తన సొంత మాట ప్రకారము, విప్పుటకు అతడు శక్తిని కలిగియుండెను. "నా రాజు పేరిట నిన్ను విడుదల చేస్తాను," అని అతడు చెప్పగలడు. ఆమేన్. ఫరో యోసేపును తన కుమారుడుగా చేసుకొన్నాడు.

181 తన ప్రేమ ఖైదీలను, క్రీస్తు తన కుమారులుగా చేస్తున్నాడు. ఆయన కలిగియున్న అదే శక్తిని, ఆయన వారికి ఇస్తున్నాడు. పరిశుద్ధ యోహాను 14:12, "నా యందు విశ్వాసముంచువాడు," చూడండి "నేను చేయు క్రియలు అతడును చేయును. వీటి కంటే మరి ఎక్కువ చేస్తాడు." క్రీస్తు యొక్క ప్రేమ ఖైదీలు, వారి రాజు ద్వారా శక్తిమంతులుగా చేయబడుచున్నారు. ఆమేన్. "ఈ కొండతో 'ఎత్తబడుము,' అని చెప్పి, హృదయములో సందేహించక, నీవు చెప్పినది జరుగునని నమ్మిన యెడల, నీవు చెప్పినది జరుగునని, మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. "మీరు నాయందును, నా మాటలు మీ యందును నిలిచియున్న యెడల, మీరు నాతో విజ్ఞోడుగా యున్నట్లైతే," కారణము ఆయన మరియు ఆయన మాట ఒక్కటే. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను మరియు వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను. నిన్న, నేడు, నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు! మీరు నాయందును," ఇక్కడ మరియు అక్కడ కాదు, "నా యందు, నా వాక్యమందు నిలిచియున్నట్లైతే, మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు చేయబడును." ఆయన శక్తిని కలిగియున్నాడు.

182 గమనించండి, అతడు బయటకు రాకమునుపు, అతడు బయటకు కొనిపోబడి క్షౌరము చేయబడవలసియుండెను. అతడు రాజును కలుసుకొనక మునుపు, కొన్ని విషయములు క్షౌరము చేయబడవలసియుండెను. చూడండి?

183 ఓ, దేవుడు, తన ప్రజలను బయటకు తీసుకొని వెళ్ళి, ఆ విధముగా వారి సొంత ఇష్టములను కొన్నిటిని క్షౌరము చేస్తాడు, ఆ విధముగా వారు కోరినది, వారి చేయలేరని, ఆయన వారికి చూపుతున్నాడు. నా భావము నీకు తెలిసిందా. వారు కోరినది చేయుటకు వారికి ఇప్పుడు స్వేచ్ఛ లేదు. వారు క్రీస్తుకు ప్రేమ బానిసగా, సంపూర్ణమైన శక్తిలోనికి రాకముందు, వారు క్షౌరము చేయబడి హాజరుపరచబడవలసియున్నది. కొన్నిసార్లు ఆయన వారిని అరణ్యానికి తీసుకొని వెళతాడు, దానిని చేయటానికి, వారిని క్షౌరము చేయవలసియున్నది. తరువాత వారిని బయటకు తెచ్చి, వారు ఏ ఉద్దేశమును నెరవేర్చుటకు నిర్దేశించబడ్డారో, దానికి ఆయన వారిని అభిషేకించును. నా భావము చూశారా?

సోదరులారా, మనము అంత్యకాలములో యున్నాము.

184 గుర్తుంచుకోండి, అన్ని ఇతర సమయములలో, ఆయన దానినే చేశాడు. ఆయన ఎల్లప్పుడు ఒక మనిషిని తీసుకొని, అతనిని ఆయనకు ఒక ఖైదీగా చేస్తాడు. తనవారిని విడిచిపెట్టునట్లు చేస్తాడు. దేవుని యొక్క చిత్తమును గ్రహించుటకుగాను మరియు దేవునిని వెంబడించుటకు, అతడు ఎరిగిన సమస్తమును, అతని తర్ఫీదునంతా అతడు విసర్జించవలసియున్నది.

185 మానవుడు చేసే దానిని మరియు దేవునిని ఒకేసారి అతడు వెంబడించలేడు. అది ఒకరు మరొకరికి ఎంతో వ్యతిరేకముగా యున్నది. నీవు ఒకేసారి తూర్పు మరియు పడమరకు వెళ్ళలేవు. నీవు ఒకేసారి కుడివైపునకు మరియు ఎడమ వైపునకు వెళ్ళలేవు. నీవు ఒకేసారి మంచి మరియు చెడు చేయలేవు. నీవు ఒకేసారి మనిషిని మరియు దేవునిని వెంబడించలేవు. లేదండి. నీవు దేవునిని గానీ లేక మనిషిని గానీ వెంబడిస్తావు.

186 ఇప్పుడు, అలాగైతే, నీవు దేవునిని వెంబడిస్తూ, నిన్ను నీవు దేవునికి అప్పగించుకొన్నట్లైతే, అప్పుడు నీవు ఆ దేవునికి ఆ వాక్యమునకు, ఆయన చిత్తమునకు ఒక ఖైదీగా మారతావు. ఏది ఏమి చెప్పినప్పటికీ లెక్క కాదు, నీవు దానికి ఒక ఖైదీగా మారతావు.

187 వినండి. మనము అంత్యకాలములో యున్నాము. చివరి నిమిషములు ఎగిరిపోవుచుండగా, నేను గౌరవముతో మరియు మర్యాదతో దీనిని చెప్పగోరుచున్నాను. చూడండి. నా ఉద్దేశములో, దేవుడు ఈ చివరి దినమున తప్పక ఏమి చేయుచున్నాడనగా, పంటకోయుట కొరకు ఒక సాధనమును వెదుకుచున్నాడు. కళ్ళమును నూర్చుటకు ఆయన తప్పక ఒక సాధనమును కనుగొనాలి. ఏ వ్యవసాయదారుడైనా, పంట కోయుటకు వెళ్ళేటప్పుడు, ఒక సాధనమును అతడు కలిగియుండవలసియున్నది; నిశ్చయముగా, అతడు పదునైన కొడవలిని గానీ ఇంకా ఏదైనా సాధనము, ఆ గోధుమలను తూర్పారబట్టుటకు కావాలి. మరియు పంట ముదిరింది.

188 దేవా, మమ్మును నీ చేతిలోనికి తీసుకొనుము. నీ ప్రేమకు అమ్మబడిన దాసులుగా మమ్మును చేయుము. మేము నివసిస్తున్న ఈ పాపముతో శపించబడిన ఈ భూమి మీద, యేసుక్రీస్తు, నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని, గ్రహింపు కలుగుజేయుటకు మమ్మును సాధనములుగా వాడుకొనండి.

189 నా మట్టుకైతే, దేవా, ఒక ఖైదీగా యుండనిమ్ము. నా సోదరులందరూ నన్ను త్రోసివేసినా, నా స్నేహితులందరూ నన్ను త్రోసివేసినా, నేను యేసుక్రీస్తుకు ఆయన వాక్యమునకు ఒక ఖైదీగా యుంటాను. పరిశుద్ధాత్మ ద్వారా నేను వాక్యమునకు జీను కట్టబడతాను, ఆయన చేస్తానని చెప్పిన అవే కార్యములు, పరిశుద్ధాత్మ దేవుని వాక్యమును రుజువు చేయుటను చూస్తాను. నేను యేసుక్రీస్తుకు ఒక ఖైదీగా యుండగోరుచున్నాను.

మనము ప్రార్థించుకొందాము.

190 ఈ రాత్రి, మనము తలలు వంచియుండగా నేను ఆశ్చర్యపడుచున్నాను, మనము కలిగియున్న ఆశయము ఇంకా ఏదైనా యున్నదా, ఇంకా అది ఏదైనా స్వార్థపూరితమైనది, అలాగైతే నీవు దానిని ప్రక్కకు పెట్టుము.

191 ఇక్కడ ఎవరైనా యవ్వనస్థుడు, ఈ రాత్రి, చుట్టూ చూసి, "నేను పెద్దవాడనైన తరువాత, నేను పలానా-పలానా వాడిగా ఉండబోవుచున్నాను" అని అంటాడా అని నేను ఆశ్చర్యపోవుచున్నాను. నీ జీవితములో దేవుని యొక్క చిత్తము కదులుటను నీవు స్పృశించినట్లైతే, నేను ఆశ్చర్యపోవుచున్నాను, "లేదు, లేదు, అని చెప్పు...నా ఆశయములను నేను పోగొట్టుకొన్నాను. కొన్ని దినముల నుండి పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడుచున్నాడు. ఈ చివరి దినములలో, ఒక నూర్చబడు ఆయుధముగా యుండుటకు, నేను దేవునికి నన్ను నేను లోపర్చుకొనుచున్నాను."

192 ఒక యవ్వన బాలిక, నేను ఒక చక్కని గుణశీలము గల స్త్రీగా యుండాలనుకొనువారు, లేక ఒక చక్కని శ్రీమతిగా యుండగోరువారు, లేక ఒకరోజున హాలీవుడ్ ను నా వృత్తిగా చేసుకోవాలనేవారు, నీ ఆశయాన్ని దేవుని సన్నిధిలో ఆయన వాక్యమునకు అప్పగించుకొని, నీ సొంత జీవితములో దేవుని

యొక్క పిలుపును వినగోరుచున్నావా, అని నేను ఆశ్చర్యపోతాను. నీవు ఎవరవో దేవునికి తెలుసు.

193 ఇక్కడ దగ్గరలో ఒక సేవకుడు, ఒక పరిచారకుడు, ఒక పనివాడు ఎక్కడైనా సంఘములో యున్నారా అని నేను ఆశ్చర్యపోతాను. నేను అప్పుడప్పుడు ఇక్కడకు వస్తాను. ఈ రాత్రి ఇక్కడ కూర్చొన్నవారిలో మూడవ వంతు ప్రజలు నాకు తెలియదు, ఇక్కడయున్న ఈ గుప్పెడుమంది తప్ప. అలాటి వ్యక్తి ఇక్కడ యున్నాడా అని నేను ఆశ్చర్యపోతాను, "ఎవరు ఏమి చెప్పినను నేను లెక్కచెయ్యను, ఇప్పుడు నేను దేవుని బానిసను, అని ఇష్టపూర్వకముగా చెపుతావా, ఏమైనప్పటికి లెక్కకాదు, నేను ఆయన వాక్యమును బోధిస్తాను. నా సంస్థ నన్ను బయటకు త్రోసివేసినప్పటికీ నేను లెక్కచెయ్యను. నేను ఇంకనూ దేవుని యొక్క వాక్యముతో నిలిచియుండగోరుచున్నాను. నేను దానిని చేస్తాను. నా ఇష్టము దేవుని యొక్క ఇష్టమైయున్నది. దేవుని ఇష్టము నా ఇష్టమైయున్నది. నేను యేసుక్రీస్తుకు ఖైదీగా యుండబోవుచున్నాను. ఆయన కృపను బట్టి, ఆయన సహాయము ద్వారా, నేను దానిని చేస్తాను."

194 మనము తలలు వంచియుండగా దానిని ఆలోచించండి. ఈ రాత్రి మీలో ఎంతమందికి ఆ ఆశయమున్నది? నీ చేతిని ఎత్తగలవా? నా చేయి కూడా ఎత్తుచున్నాను. నా సమస్తమును నేను అప్పగిస్తాను. మన తలలను వంచియుండగా, మెల్లగా, నీవు దానిని ఆలోచిస్తూయుండగా, నీవు ప్రార్థన చేయుచుండగా,

> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,
> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,
> అంతా నీకే, నా ధన్యమైన రక్షకుడా,
> నా సమస్తమూ నీకిచ్చుచున్నాను,
>
> నా సమస్తము...

195 నీకు నిజముగా దాని భావము అదియేనా? "నేను ఖైదీగా ఉండగోరుచున్నాను."

> నేను...

ప్రభువా, నన్ను తీసుకో. ఈ రాత్రి నన్ను కుమ్మరి వాని ఇంటికి తీసుకొని వెళ్ళు. నన్ను పూర్తిగా విరుగగొట్టుము, మరలా తిరిగి నన్ను మలచుము...?...

> ...నీకే నా ధన్యమైన రక్షకుడా,
> నా సమస్తమును నీకిచ్చుచున్నాను.

196 పరలోకపు తండ్రీ, పాట కొనసాగుచుండగా, అది ఈ సమయములో ఎంతో లాభకరమైనది, అదేమనగా, ఈ పాటతో బ్రద్దలై ఒక్క క్షణము నీతో మాట్లాడుతాను. ప్రజలు ఆలోచిస్తూ యుండగా, "నా సమస్తమును నీకిచ్చుచున్నాను," తండ్రీ, ఇదే మా యొక్క చివరి అవకాశము వలే, మేము దీనిని చేయుదుముగాక. మేము యదార్థముగా ప్రభువు యొక్క బల్ల యొద్దకు వచ్చుదుము గాక, ఉతకబడిన వస్త్రములతో, కడుగబడిన ఆత్మలతో, కడుగబడిన చిత్తములతో, కడుగబడిన ఆశయాలతో, మమ్ములను మేము నీకు ఇచ్చుకొందుము గాక.

197 దేవుడు తన వాక్యమును తీసుకొని, దేవుని వాక్యముతో ఏకముగా మనలను విజ్జోడుగా చేయునుగాక. విజ్జోడు ముల్లు శబ్దము మన హృదయముల చుట్టూ పరిశుద్ధాత్మ మ్రోగుచుండగా, "ఈ రాత్రి నుండి, నీ వాక్యమునొద్ద నేను నిన్ను తీసుకొంటాను. ఇప్పుడు నీ సొంత ఆలోచన చేయవద్దు. నా తలంపులను తలంచుము. నా చిత్తమును తలంచుము. నేను నిన్ను నడిపిస్తాను." దేవా, దానిని దయచేయుము, అది ప్రతీఒక్కరి అనుభవముగా యుండునుగాక.

198 ఇక్కడ యవ్వనస్థులు కూర్చొనియున్నారు; భార్యాభర్తలు; కొందరు భార్య, భర్తలు కాబోవుచున్నారు. అక్కడ వృద్ధులు కూర్చొనియున్నారు, మార్గమంతటి గుండా సేవకులైయున్నారు. ప్రభువా ఇక్కడ సోదరుడు నెవిల్ మరియు నేను నిచ్చెన పైకి వస్తున్నాము. మా దినములు లెక్కించబడియున్నవి. ఇదివరకు వేసినప్పటికంటే మా అడుగులు, ఇంకా జాగ్రత్తగా వేయుచున్నాము. మేము ఎక్కడ అడుగువేస్తామో గమనిస్తాము. ఒకప్పుడుయున్నట్లుగా, భౌతికముగా మాట్లాడితే, అంత నిశ్చయమైన పాదములు లేవు. కాని ప్రభువా, ఆ మర్త్యమైన జీవితము మాసిపోవుచుండగా, మా చేతిని పట్టుకొనియున్న నీవు లేకుండా, మా పాదములు స్థిరముగా యుండవు.

199 దేవా, ఇప్పుడు, మమ్మును తీసుకొనుము, నీవు తీసుకొనవా? మా హృదయములను మరియు మా చిత్తమును నీ సొంత చేతిలోనికి తీసుకొని, ఈ రాత్రి నీ వాక్యమునకు, క్రీస్తుకు మమ్మును ఖైదీలుగా మారనిమ్ము. మేము దైవభక్తితో కూడిన జీవితములు జీవించుదుముగాక. ఈ స్త్రీలు, ఈ యవ్వన స్త్రీలు, ఈ యవ్వన పురుషులు, బాలురు మరియు బాలికలు, ప్రభువా, వారి జీవితములను నీకిచ్చుదుముగాక. వారి ఆశయము యేసును సేవించే ఆశయముగా మారునుగాక. ఆయన దైవిక కృపకు మరియు ఆయన చిత్తమునకు మనము ఒక ఖైదీగా మారుదుముగాక. ప్రభువా, దానిని దయచేయుము.

200 ప్రభువా, నేను ఎరిగినదంతయూ అదియే. ఈ చిన్న విరిగిన మాటలను నీవు తీసుకొని, వాటిని సరిగా ఏకము చేయుము. కారణము, ఇక్కడ వేడిగావున్నది, ప్రజలు వినగోరుచున్నారు, కాని చాలా వేడిగాయున్నది. అనేకమంది ఇళ్లకు వెళ్ళి, పెందలకడ పనికి వెళ్ళవలసియున్నది. ఆ విత్తనములు వారి హృదయములో ఉంచుము, "ఒక ఖైదీగా."

201 ఇంటికి వెళ్ళి భార్యతో చెప్పండి...ఈ మధ్యాహ్నము లేక ఈ సాయంకాలము వారు మోకరించక ముందు, పడక ప్రక్కన, ఒకరు వైపు ఒకరు చూస్తూ, "ప్రియా, ఈ రాత్రి సంగతి ఏమిటి? మనము నిజముగా క్రీస్తుకు మరియు ఆయన చిత్తమునకు నిజముగా ఖైదీలుగా మారామా, లేక మన సొంత ఇష్టప్రకారము పనిచేద్దామా?"

202 ప్రతిచోట యవ్వన స్త్రీలు, యవ్వన పురుషులు, ప్రతిచోట, విశేషముగా ఈ రాత్రి వాక్యమును విన్నవారు, తమ్మును తాము అదే ప్రశ్న అడుగుకొందురు గాక, "నేను నా సొంత జీవితమును విసర్జించి, ఒక ఖైదీగా మారుటకు ఇష్టపడుచున్నానా?"

203 "తన ప్రాణమును కాపాడుకొనువాడు దానిని పోగొట్టుకొనును, కాని నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని పొందును." తండ్రీ, అది మాకు తెలుసు; నీకు ఖైదీగా మారి, మా సొంత ఆశయాలను, మా సొంత కోర్కెలను

మేము కోల్పోయినపుడు, అపుడు మేము నిత్యజీవమును కలిగియుంటాము. ప్రభువా, దానిని దయచేయుము.

204 నేను ఎరిగిన ఒక్క సంగతి, దానిని నీ చేతిలోకి అప్పగించుటయే. అది ఫలించి, ఈ చివరి దినము పంట కొరకు, గొప్ప పరికరములను ముందుకు తెచ్చునుగాక. స్త్రీలు మరియు పురుషులు, బాలురు మరియు బాలికలు సంపూర్ణముగా దేవుని చిత్తమునకు లోపర్చబడి, యేసుక్రీస్తుకు ఆయన ప్రేమకు, దైవిక ప్రేమ బంధకములతో సంకెళ్ళు వేయబడి, క్రీస్తుకు ఖైదీలుగా మారుదురుగాక. మేము ఆయన నామములో అడుగుచున్నాము.

> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,

మనము నిలబడదాము.

> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,
> అంతా నీకే, నా...?...

205 మన కన్నులు మూసుకొని, మన చేతులను పైకెత్తి, దానిని మరలా చెపుదాము.

> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,
> నా సమస్తమును నీకిచ్చుచున్నాను,
> అంతా నీకే, నా ధన్యమైన రక్షకుడా,
> నా సమస్తమూ నీకిచ్చుచున్నాను.

206 సెలవు తీసుకొను పాటను పాడకముందు, మనము తలలు వంచినట్లైతే, *యేసు నామమును నీతో తీసుకొనివెళ్ళుము*, నేను ఇక్కడయున్న ఈ సోదరుని అడుగబోవుచున్నాను...ఆయన పేరును మర్చిపోయాను. చీకటి మీదికి వస్తున్నదని సాక్ష్యమిచ్చిన సహోదరి, స్వస్థపడియున్నది. గుర్తుంచుకోండి, వెనుకకు చూస్తూయుండగా, తెర వెళ్ళిపోయింది. ఆమె విశ్వాసము దానిని చేసింది. సోదరుడా, ప్రార్థనతో ముగించి, మాకు సెలవిస్తారా? దేవుని దీవెనలు మాపైన అడగండి.

***ఒక ఖైదీ*** TEL63-0717

(A Prisoner)

ఈ వర్తమానమును 1963 వ సంవత్సరం జూలై 17వ తారీఖున అమెరికా దేశములోని, జఫర్ సన్ విల్ లోని, బ్రెన్హాం టెబర్నికల్ నందు సహోదరుడు విలియం మారియన్ బ్రెన్హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేపు రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటలపైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతి యొక్క ప్రయత్నము చేయబడినది. మరియు సవిస్తారముగానున్న దీనిని ముద్రించి Voice Of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2018 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org